

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 13 ఆగస్టు 2024 పేజీలు 8

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి శ్రీకారం

**ఈనెల 16 నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభం**

**45 రోజుల పాటు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు**

**నిజమైన లబ్దిదారునికి న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

**జిల్లా స్థాయి సమన్వయ కమిటి సమావేశంలో మంత్రి డాక్టర్ స్వామి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: భూ సంబంధిత సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 16 నుంచి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్దుల సంక్షేమ శాఖ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో రెవెన్యూ సదస్సులపై జరిగిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. భూ సంబంధిత సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 30 వరకు 45 రోజుల పాటు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని భూ వివాదాల సమస్యలను



పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజల వద్దకే పాలన' తరహాలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 15న ప్రారంభమై 45 రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుందని మంత్రి తెలిపారు. మరో 45 రోజుల్లో సమస్య పరిష్కారంపై దృష్టి సారించడం జరుగుతుందని వివరించారు. నిజమైన లబ్దిదారునికి న్యాయం జరగడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని, గ్రామ స్థాయిలో భూ సమస్యలను గ్రామాల్లో జరిగే రెవెన్యూ సదస్సుల దృష్టికి తీసుకొని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేపేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ మీ కోసం కార్యక్రమంలో వచ్చే సమస్యల్లో 80 నుండి 90 శాతం రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులు రావడం జరుగుతుందని, వీటికి పూర్తి స్థాయిలో పరిష్కారం చూపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు

మిగతా 3లో



# ఓటమి విజయానికి తొలిమెట్టు

**ప్రజాసేవే పరమావధిగా దర్శికి అభివృద్ధిని పరిచయం చేద్దాం**

**తాగునీటికి శాశ్వత పరిష్కారం, వలసలు నివారించాలి**

**దొనకొండను పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేయాలని లోకేష్‌ను కోరిన లక్ష్మి**

**మంత్రి లోకేష్‌ను కలసి దర్శి అభివృద్ధిపై చర్చించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, మేజర్‌న్యూస్: ఓటమి విజయానికి తొలి మెట్టు అని ఓడిపోయానని కుంగిపోవద్దు. ఎక్కడైతే మనం ఓటమిని చవిచూశామో అక్కడే గెలిచి చూపిద్దాం అందుకు నన్నే స్ఫూర్తిగా తీసుకుని పని చేయండి మీ రాజకీయ భవిష్యత్తుకు నాది భరోసా. మీరు దర్శి నియోజకవర్గానికి అభివృద్ధిని పరిచయం చేసి చూపండి అని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దర్శి టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి భరోసానిచ్చారు. నారా లోకేష్‌ను ఆయన స్వగృహంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దర్శి అభివృద్ధి ప్రణాళికపై ఒక అంచనా నివేదిక అందించారు. ఆమెతోపాటు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, కడియాల రమేష్‌లు దర్శి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, అభివృద్ధిపై లోకేష్‌తో చర్చించారు. దర్శి ప్రాంతంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని.. శాశ్వత తాగునీటి సమస్య

మిగతా 3లో

# ఎండుతున్న వరినారు.. ట్యాంకర్ల నీరే దిక్కు



**అన్నదాతలకు తప్పని తిప్పలు**

**సాగర్ కాలువ ద్వారా నీరు విడుదల చేసి ఆదుకోవాలి**

ముండ్లమూరు, మేజర్‌న్యూస్. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వరి నారుమళ్లు సాగు చేశారు. కర్ణాటకలో వర్షాల కారణంగా డ్యాంలన్నీ నిండాయి. అక్కడ డ్యాంలు నిండటంతో దిగువకు నీళ్లు వదిలారు. గత ఏడాది సాగర్ కాలువలకు నీళ్లు రాకపోవటంతో వరి పంటకు రైతులు స్వస్తి చెప్పి మెట్ట పంటలు సాగు చేసుకున్నారు. ఈ ఏడాది సాగర్ కాలువకు నీళ్లు వస్తాయని ఆలోచనతో రైతులు వరినారు పోశారు. మండలంలోని వేముల, కమ్మవారి పాలెం, శ్రీనివాసనగర్, రాజగోపాల్ నగర్ గ్రామాల్లో వరినారు వేశారు. మండలంలోని మోదేపల్లి, రాజానగరం మేజర్ కాలువల ఆయకట్టు పరిధిలో రైతులు వ్యవసాయ బోర్ల కింద నారుమడులు సాగు చేశారు. గత ఏడాది వర్షాభావ పరిస్థితులు వలన బోరు బావులు అండుగంటిపోయాయి. దీంతో బోరుబావులు కింద సాగు చేసిన వరి నారుమళ్లు ఎండుముఖం పట్టాయి. వరినారును దక్కించుకుండేందుకు అన్నదాతలు పాట్లు పడుతున్నారు. గత్యంతరం లేక వ్యయప్రయాసలకోర్చి ట్యాంకర్లతో కాపాడుకుంటున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సాగర్ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



# క్రీడల్లోనూ సత్తాను చాటాలి

**ముగిసిన జై భీమ్ స్వాతంత్ర్య దినోత్సవ క్రీడా మహోత్సవాలు**

**నారాయణ సిఒ-ఒలంపియడ్ విద్యార్థులు ముందంజ**

**విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు సత్తాను చాటాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. జై భీమ్ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన స్వాతంత్ర క్రీడ మహోత్సవాల్లో స్థానిక లాయర్‌పేటలోని నారాయణ సిఓ ఒలంపియాడ్ విద్యార్థులు ఫుట్బాల్ క్రీడలో జిల్లా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. క్రికెట్ క్రీడలో తృతీయ స్థానాన్ని సాధించారు. విజేతలకు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ బహుమతుల ప్రదానం చేశారు. దామచర్లతో పాటు జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ కూడా పాల్గొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా సత్తాను చాటాలన్నారు. క్రీడాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ సీఓ అండ్ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపల్ సయ్యద్ నాగూర్‌వలి, ఏజీఎం పెద్దిరెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ లినారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులను చదువుల్లో పోటీ ప్రపంచంలో ముందంజలో ఉంచడమే కాదు క్రీడల్లో కూడా ముందంజలో నిలిపి లిసరిలేరు మాకెవ్వరు అని మరోసారి నిరూపించిందని తెలియజేస్తూ విద్యార్థులను ఎంతగానో అభినందించారు.

## సమన్వయంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రజా ప్రతినిధులు,అధికారుల సమిష్టి కృషి,సమన్వయం తోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి అన్నారు.సోమవారం భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలు నందు మండల పరిధిలోని సర్పంచ్ లకు,కార్యదర్శులకు 2024-25 రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ముందుగా మహాత్మా గాంధీజీ, డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.సభలో పారిశుద్ధ్య పనులు,సంపద కేంద్రాల నిర్వహణ,గ్రామపంచాయతీ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలను రూపొందించడం, గ్రామ ప్రజలకు స్వచ్ఛ తాగునీటి సరఫరా వంటి వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.మాస్టర్ ట్రైనర్లు ఏ.చినవెంకటేష్ బాబు,వక్కలగడ్డ సురేష్ శిక్షణను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరువీదుల ఉదయభాస్కరి, ఎంపీడీవో(ఎఫ్ఎసి)మరియు ఈవోపీఆర్డి టి.ఊహారాణి,ఏఓ సిహెచ్.జలజ,అన్ని గ్రామాల సర్పంచులు,అందరు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదు: ఎస్సై అనిల్ కుమార్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: లా అండ్ ఆర్డర్ కు ఆటకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ టీ. అనిల్ కుమార్ తెలిపారు. చందోలు నుండి సాధారణ బదిలీల్లో భాగంగా చెరుకుపల్లి పీఎస్‌కు వచ్చిన ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సమావేశంలో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా మద్యం సేవించిన, పేకాట, కోడి పందాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రత్యేకంగా స్థానిక సెంటర్లో ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన అన్నారు. అనంతరం చెరుకుపల్లి మండల ప్రింట్ మీడియా క్లబ్బు ఆధ్వర్యంలో విలేకరులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

## బి ఇ సీ లో ఘనంగా నేషనల్ లైబ్రేరియన్ డే



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ నేషనల్ లైబ్రరియన్ డేలో లైబ్రరీ స్టాఫ్, అధ్యాప కులు, అధ్యపకేతర విద్యార్థులు పాల్గొన్నారు ,ఇది దేశవ్యాప్తంగా లైబ్రేరియన్ ల కృషిని గౌరవించడానికి అంకితమైన రోజుగా. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్ డా. సతీష్, లైబ్రేరి యన్ యతీష్ కుమార్, అధ్యాప కులు, అధ్యాపకే తరు లు, విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. నేషనల్ లైబ్రరి యన్ డే అనేది డా. ఎస్. ఆర్. రంగరాజన్ ని స్మరించే సందర్భంగా నిర్వహిం చబడింది, ఈయనను ఫాదర్ అఫ్ లైబ్రరీ అని కూడా అం టారు. ఆయన కాలంలో లైబ్రరీ రంగానికి చేసిన అద్భు తమైన సేవలను స్మరిస్తూ ఈ రోజును నేషనల్ లైబ్రరీ డే గా భారత దేశం జరుపు కుం టుంది. ఈ వేడు క లైబ్ర రీల, లైబ్రేరియన్‌ల ముఖ్యమైన పాత్రను చాటిచెప్పింది. ఇది విద్యను జ్ఞానం పంపిణీని ప్రోత్సహించడంలో ఎంతో ముఖ్యము. ఈ కార్యక్రమ ములో విద్యార్థులు, అధ్యాపకులు లైబ్రరీ సేవలను మెరుగు పరచడానికి తమ అభిప్రాయాలను, ప్రతిపా దనలను పంచుకున్నారు.

# మీకు తెలుసా గోడపత్రికలను ఆవిష్కరించిన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: హెచ్ఐవి, ఎయిడ్స్ పై సమాచారాన్ని అందించేందుకు మరియు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఎన్ ఎ సి ఓ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఎనిమిది వారాలపాటు (రెండు నెలలు) మీకు తెలుసా రాష్ట్రస్థాయి క్యాంపెయిన్ ఈనెల 12వ తేదీన అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ మురళీకృష్ణ వారి కార్యాలయంలో ఇతర లైన్ డిపార్ట్మెంట్లు సమక్షంలో ప్రారంభించడం జరిగింది. హెచ్ఐవి పై రూపొందించబడిన వివిధ రకాల స్లోగన్లను కూడా డిస్ప్లే చేయడం జరిగింది. ఎనిమిది వారాలపాటు 8 రకాల అంశాలపై అవగాహన కార్యక్రమాలను జిల్లాలో ఉన్న ఎన్జీవోలు హెచ్ఐవి మీద పనిచేసే సిబ్బంది సహకారంతో నిర్వహించడం జరుగుతుంది.




హెచ్ఐవి ఎయిడ్స్ సుఖ వ్యాధులు పట్ల అవగాహనతో ఎక్కువమంది హెచ్ఐవి రక్త పరీక్షలు చేసుకునేలా ముందుకు రావడం జరుగుతుంది. హెచ్ఈవీ బాధితుల పట్ల ఉన్న చిన్న చూపు, వివక్షతను హెచ్ఐవి ఎయిడ్స్ ఆక్ట్ 2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 మొదలైన వాటిపై అవగాహన కల్పించడం ద్వారా ద్వారా వారి వివక్షను తగ్గించి వారి జీవిత కాలాన్ని పొడిగించడానికి కృషి చేయవచ్చు. ఈ రాష్ట్ర స్థాయి క్యాంపెయిన్ ను వివిధ రకాలుగా అవగాహన కార్యక్రమాలు ,ర్యాలీలు, హెల్త్ క్యాంపు ల ద్వారా లైన్ డిపార్ట్మెంట్ల సహాయంతో గ్రామాలలో అర్బన్ ఏరియాలలో, కాలేజీలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు,జిల్లా వైద్య ఆరోగ్యశకాధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా లెప్రసీ,ఎయిడ్స్ టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ రమాదేవి ,ఏపీ శాక్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ జానీ బాషా స్థానిక టీఐ ఎన్జిఒ గ్రామ సిరి పీడీ శ్రీనివాస శాస్త్రి, టీఐ ఎన్జిఓ గ్రామ సిరి ప్రోగ్రామ్ మేనేజర్ వెంకట్రావు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజ నిర్మాణానికై ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలోని విద్యార్థులు సోమవారం నాడు పొగాకు కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయడం ద్వారా ఆరోగ్యకరమైన పొగాకు రహిత వాతావరణాన్ని ప్రోత్సహించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేశారు. కళాశాల ఇన్‌చార్జి అసోసి యేట్ డీన్ డాక్టర్ ఎన్. వినోద ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పొగాకు వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడంతో పాటు పొగాకు రహిత జీవితాన్ని గడపడానికి విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. పొగా కు రహిత వాతావరణాన్ని నిర్వహించడం యొక్క ప్రాము ఖ్యత, వ్యక్తులు, సమాజానికి దాని వలన కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలపై వారి ఆలోచన లను పంచుకు న్నారు. ఆరోగ్యకరమైన క్యాంపస్‌ను రూపొంది ంచడంలో తమ సమిష్టి నిబద్ధతను చూపుతూ ప్రతిజ్ఞ చేయడంలో విద్యార్థుల తో పాటు అధ్యాపకులు కలిసి పాల్గొన్నారు.ప్రతిజ్ఞ కార్యక్ర మం విద్యార్థులకు ఒక



ముఖ్యమైన ఘట్టంగా గుర్తించబ డింది, వారి ఆరోగ్యం వారి చుట్టూ ఉన్న వారి ఆరోగ్యం పట్ల బాధ్యత భావాన్ని కలిగించింది.ఈ సమిష్టి కృషి పొగాకు రహిత భవిష్యత్తుకు దోహద పడుతుందనే ఆశతో, పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ కార్యక్రమం ముగిం చారు. ఎన్ ఎస్ ఎస్ అధికారులు డాక్టర్ బ్లేస్సి సాగర్ నిర్వహి ంచిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యా ర్థులు, బోధన బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఏడుకొండలు రాజీనామా



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ భట్టిప్రోలు మండల అధ్యక్ష పదవికి మండలంలోని సూరేపల్లి గ్రామపంచాయతీ శివారు, వేమవరం గ్రామానికి చెందిననిజాంపట్నం ఏడు కొండలు. రాజీనామా సమర్పించారు. సోమవారం రాజీనామా సమర్పించిన ఏడుకొండలు భట్టిప్రోలులోని విలే కరులతో మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా ఇవ్వటం జరిగిందన్నారు. రాజీనామా లేఖను జిల్లా పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబుకు పంపించడం జరిగిందన్నారు.గత 15 సం వత్సరాలుగా పార్టీలో తనకు సహకరిం చిన వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడికొండ వెంకటేశ్వరరావు,మరియు కార్యకర్తలకు నిజాంపట్నం ఏడుకొ ండలు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## జీవ వైవిధ్య సంరక్షణపై పోటీలు విజేతల ప్రకటన

బాపట్ల, మేజర్‌న్యూస్: ఏపీ బయోడైవర్సిటీ బోర్డు, గుంటూరు వారి ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యం లో జీవ వైవిధ్యం సంరక్షణ- యువత పాత్ర అంశంపై విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించినట్లు డీఈవో జి వెంకటేశ్వర్లు సోమ వారం తెలిపారు.హై స్కూల్ విద్యార్థులకు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వక్తృత్వ,వ్యాస రచన క్విజ్ తదితర పోటీలు నిర్వహించినట్లు చెప్పారు.ఇందులో జిల్లా లో వివిధ మండలాల నుండి 62 మంది విద్యార్థులు హాజరయ్యారు.జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్,నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కో-ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి, రిసోర్స్ పర్సన్ సికిందర్ మీర్జాన్ లు పర్యవేక్షించగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులు సుమతి, అనిల్ కుమార్, కె.వి శ్రీనివాస రావు,డి.రాజేష్, మేరుగ లక్ష్మి తదితరులు న్యాయ నిర్ణేతలుగా పాల్గొని విజేతలను ప్రకటించారు.జడ్పీ హై స్కూల్, కొండ మాంజులూరు, జె.పంగులూరు మండలం ప్రథమ స్థానం లో నిలవగా,చీరాల మండలం ఈపూరు పాలెం బాలికో న్నత పాఠశాల ద్వితీయ స్థానం లో నిలిచారు. మూడవ స్థానం లో మునిసిపల్ హైస్కూల్, బాపట్ల వారు విజేతలుగ




నిలిచారు.ఉపన్యాస పోటీల్లో కొండ మాంజులూరు జడ్పి హైస్కూల్ కి చెందిన వై సంధ్యా రాణి,జడ్పి హై స్కూల్ చక్రాయపాలెం,అద్దంకి మండలంకి చెందిన ఏ.అమృత, జడ్పి హై స్కూల్,బాలురు ఈపూరు పాలెం కి చెందిన పి.శశాంక్ వరుసగా ప్రథమ ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచారు. వ్యాసరచన పోటీల్లో ఖాజీపాలెం జడ్పీ హైస్కూల్ కు చెందిన ఎస్కే సుహానా, చీరాల మండలం ఈపురుపాలెం బాలికోన్నత పాఠశాలకు చెందిన పి సత్య వర్షిణి, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల బాపట్ల కు చెందిన బి జ్ఞాన తేజశ్రీ లు వరుస మూడు స్థానాలలో గెలుపొందారు.

## నాగశరణ్యకు క్విజ్ పోటీల్లో తృతీయ బహుమతి



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బండి నాగశరణ్య జిల్లా స్థాయిలో హెచ్ఐవి ఎయిడ్స్‌పట్ల అవగాహనపై నిర్వహించిన పోటీల్లో బహుమతి పొందటం ఆనందంగా ఉందంటూ పలువురు అభినందించారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. బదరీనారాయణ మాట్లాడుతూ బాపట్ల యూత్ ఫెస్ట్ రెడ్ రిబ్బన్ వారు జిల్లా స్థాయిలో హెచ్ఐవి ఎయి డ్స్‌పట్ల అవగాహనపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో నాగశరణ్య తృతీయ బహుమతి సాధించి పాఠశాలకు గుర్తింపు తెచ్చార న్నారు. విద్యార్థికి నిర్వాహకులు 2 వేల రూపాయిల నగదు, మెడల్ అందజేశారన్నారు. కార్యక్రమంలో గైడ్ టీచర్ జి. రమేష్, ఎంఇఓ లాజరు, ఎస్ఎంసీ చైర్మన్ సుబ్బారావు, పలువురు ఉపాధ్యా యులు నాగశరణ్యను అభినందించారు.

## రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రుణపడి ఉంటాం

### రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు బట్టు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా కూటమి ప్రభుత్వం ముందు సాగుతు న్నదని వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు, గ్రామ పంచాయతీ సభ్యు లు బట్టు మల్లికార్జునరావు అన్నారు. సోమవారం భట్టిప్రోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు,గ్రామ స్వరాజ్యమే దేశ ప్రగతికి మార్గమన్న మహాత్మ గాంధీ మాటలను స్ఫూర్తి తో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని పంచాయతీలను బలోపేతం చేసేందుకు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని మల్లికార్జునరావు పేర్కొన్నారు. 34 సంవత్సరాల నుండి స్వాతంత్ర్య,గణతంత్ర దినోత్సవ వేడు కలను జరిపేందుకు ఇచ్చిన జీవోను మార్చి కొత్తగా నిధు లను భారీగా పెంచుతూ జీవో విడుదల చేసిన సందర్భంగా మల్లికార్జున రావు హర్షం వ్యక్తం చేస్తూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు



తెలియజేశారు. రాష్ట్రమంతటా పంద్రాగస్టు వేడుకలు పండుగ వాతావరణంలో జరగాలనే ఆకాంక్షతో జెండా పండుగ నిధులను పంచాయితీలకు భారీగా పెంచటం ఎంతో అభినందనీయమని బట్టు పేర్కొన్నారు.ఆగస్టు 15న జెండా వందనం గ్రామ గ్రామాన పండగలా చేసే విధంగా 5 వేల జనాభా కంటే తక్కువగా జనాభా ఉన్న పంచాయతీలకు రూ 100ల నుంచి రూ 10 వేల కు,5 వేలకు మించి జనాభా దాటిన పంచా యతీలకు రూ 250 ల నుంచి రూ 25 వేల కు పెంచిన క్రమంలో రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తు న్నారని మల్లికార్జునరావు తెలిపారు. సర్పంచ్ లు,పంచాయతీ పాలకవర్గ సభ్యులు సగర్వంగా గ్రామంలోని అందరినీ పంచాయతీ కార్యాలయాలకు ఆహ్వానించి జెండా వందనం ను,ఒక పండుగలా నిర్వహించుకునేలా కూటమి ప్రభుత్వం నిధులు ఇస్తున్న క్రమంలో మల్లికార్జునరావు ధన్యవాదాలు తెలిపారు.

# 'మీకోసం' అర్జీలను సీరియస్‌గా తీసుకోండి



### సకాలంలో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలి

### 'మీకోసం'లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికార యంత్రాంగానికి ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని సీరియస్ పరిగణనలోకి తీసుకొని సకాలంలో సహేతుకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పునరుద్ఘాటించారు. సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆమె అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 196 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'మీకోసం' కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అర్జీలను పరిష్కరిస్తున్న తీరును ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అధికారులు పర్యవేక్షిస్తున్నారని ఆమె తెలిపారు. మొక్కుబడి సమాధానాలతో అర్జీదారులకు ఎండార్స్మెంట్ ఇచ్చేసి సమస్యను పరిష్కరించి నట్లుగా రికార్డులలో చూపితే సహించబోనన్నారు. కేవలం అర్జీల పరిష్కారం లోనే కాదనీ, 'మీకోసం' కార్యక్రమానికి హాజరు విషయంలోనూ సమయపాలన పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సోమవారం ఉదయం 9.55 గంటలకల్లా అధికారులందరూ హాజరుకావాలని ఆదేశించారు. ఆ తరువాత వస్తే గైర్హాజరుగా పరిగణించి మెమో ఇస్తామని హెచ్చరించారు.

**రుణం ఇప్పించండి ..**

ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు తీసుకుంటున్నప్పుడు ఓ దివ్యాంగుడు కూడా గ్రీవెన్స్ హాలులోకి వచ్చారు. అతనిని చూసి జిల్లా కలెక్టర్ వేదికపైనుంచి కిందకు దిగివచ్చారు. సదరు దివ్యాంగునితో ప్రత్యేకంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తాను ఉలిచి గ్రామం నుంచి వచ్చానని, తన పేరు మేడా రామకృష్ణ అని కలెక్టర్‌కు చెప్పారు. ప్రస్తుతం ఆరు వేలు చొప్పున పెన్షన్ వస్తున్నదని, దానిని పదిహేను వేలకు పెంచేలా చూడాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా జీవనోపాధి కోసం ఏదైనా షాపు ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకు రుణం ఇప్పించాలని అతడు కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ. విశ్వేశ్వరరావు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు ఝాన్సీలక్ష్మి, వరకుమార్, లోకేశ్వరరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఓటమి విజయానికి తొలిమెట్టు

మొదటి పేజీ తరువాయి

పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణ నిమిత్తం దొనకొండ ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ వంటి జోన్ ఏర్పాటు మంచిదని లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. దర్శి పట్టణంలో అభివృద్ధి మౌలిక సదుపాయాలు కల్పన, రోడ్లు, డ్రెయినేజీ విస్తరణ, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి, డిగ్రీ కాలేజీ శాశ్వత భవనాలు, సాగర్ కాలువల మరమ్మతులు, అమృత పథకం ద్వారా ప్రతీ ఇంటికీ స్వచ్ఛమైన నీటి పంపిణీ తదితర అంశాలపై సర్వే అంచనాలను గొట్టిపాటి మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్ళి చర్చించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఎన్నికల తర్వాత కూడా ఒక మహిళా డాక్టర్‌గా, మహిళా నాయకురాలిగా దర్శి నియోజకవర్గంలో చురుగ్గా పనిచేస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. అతి తక్కువ కాలంలో ప్రజల అభిమానాన్ని చూరగొని టీడీపీ పార్టీ ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ సారథ్యంలో ప్రజాసంక్షేమ పథకాలు దిగ్విజయంగా సాగుతున్నాయన్నారు. రెండు నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం అనేక అద్భుతాలు చేసిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా అందరూ పనిచేయాలని ఆమేరకు ముందుకు పోవాలని సూచించారు. కూటమి పక్ష నేతగా ఇక నుంచి ప్రభుత్వ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి దర్శి నియోజకవర్గ అభివృద్ధిని తీర్చిదిద్దాలన్నారు. ఎన్నికలకు ముందు దర్శి నియోజకవర్గంలో తాను నిర్వహించిన యువగళం పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని లోకేష్ హామీనిచ్చారు. ఈమేరకు మంత్రి నారా లోకేష్‌కు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కుటుంబం కృతజ్ఞతలు తెలిపితమకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలియజేశారు.

## పశ్చాత్తాపాన్ని మించిన శిక్ష సమాజంలో మరొకటి ఏమీ ఉండదు: వి.సి. ప్రొఫెసర్ మూర్తి

### ఏకేయూలో జరిగిన యాంటి ర్యాగింగ్ దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పశ్చాత్తాపాన్ని మించిన శిక్ష నేటి సమాజంలో మరొకటి ఏమీ లేదని అందువల్ల ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపానికి గురి కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతమైన శ్రద్ధ కనబరచ వలసిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. జాతీయ యాంటీ ర్యాగింగ్ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ఏ.కే.యూ. సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమంలో ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏ.కే.యూ. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ వ్యవస్థల్లోనూ, విద్యా సంస్థలలోనూ వెలుగు చూడకుండా అనేక విషయాలు జరుగుతూనే ఉంటాయని, అయితే వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా నాకు తెలియదని చెప్పడం చట్ట ప్రకారం సరికాదన్నారు. ఒంగోలు వన్ టౌన్ సి.ఐ. వై.నాగ రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో ర్యాగింగ్ అనేది విద్యార్థుల ఆత్మహత్యలకు దారి తీస్తుండటం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వి.సి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరి బాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్, సి.ఐ. వై. నాగరాజు తదితరులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి శ్రీకారం

మొదటి పేజీ తరువాయి

15న రెవెన్యూ సదస్సులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 30 వరకు మొత్తం 45 రోజులపాటు జిల్లా అంతటా పూర్తిస్థాయిలో అన్ని మండలాల్లో సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 13 నాటికి గ్రామాల వారీగా సదస్సుల నిర్వహణ షెడ్యూల్‌ను రూపొందించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఉదయం 9 గంటల నుంచి రెవెన్యూ సదస్సు ప్రారంభ మౌతుందని, ఈ కార్యక్రమంలో అన్నీ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు భాగస్వాములను చేయడంతో పాటు గ్రామాల్లో రెవిన్యూ సదస్సుల ఆవశ్యకతపై విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను ఏరోజుకారోజు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని కూడా నియమించడం జరిగిదని కలెక్టర్ తెలిపారు. ఈ సదస్సులో తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి, మండల సర్వేయర్, దేవదాయ, వక్ఫ్ శాఖల ప్రతినిధులు, రిజిస్ట్రేషన్‌శాఖ అధికారి, అటవీ శాఖ అధికారితో కూడిన కమిటి పాల్గొనటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. తొలుత జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, ఈనెల 16 నుండి జరిగే రెవిన్యూ సదస్సుల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో పెద్ద ఎత్తున ప్రభుత్వ, అసైన్డ్ భూములు ఆక్రమణకు గురి కావడం జరిగిందని, వాటిని పూర్తి స్థాయిలో పరిశీలనా చేసి నిజమైన లబ్దిదారులకు న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలని, అలాగే గతంలో వున్న అసైన్డ్ కమిటీని తిరిగి పునర్దరించాలని ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరడం జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, బి.ఎన్.విజయకుమార్, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎరిక్షన్‌బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు క్రాంతికుమార్, నారాయణ, రసూల్, కలేషా బేగ్, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై యువత చైతన్యం రావాలి

మేదరమిట్ల, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి బారిన ప్రజలు, యువత గురికాకుండా ఆ వ్యాధి ఏ విధంగా సోకుతుందో ప్రజలను చైతన్య పరిచే అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత చూపించకూడదని మేదరమెట్ల ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యఅధికారి డాక్టర్ నిఖిలరెడ్డి పేర్కొన్నారు. సోమవారం అవగాహన ర్యాలీ చేపట్టారు. డా. నిఖిలరెడ్డి మాట్లాడుతూ సోమవారం నుండి 8 వారాలు పాటు హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనకు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమాలు చెప్పటంతో పాటు బాధితులకు మెరుగైన వైద్య సేవలో అందించారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ మేదరమెట్ల టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ అధ్యక్షతన ఈ రోజున మేదరమెట్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో అద్దంకి మేదరమెట్ల కురిసిపాడు మండలాల్లోని ఆశా వర్కర్స్‌కు ఏఎన్ఎంకి వైద్యాధికారులకు అంగన్వాడీ టీచర్స్ కు పోలీస్ సిబ్బందికి వివిధ ప్రభుత్వ సంస్థల ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ మనోజ్ డాక్టర్ హర్ష, డాక్టర్ డాక్టర్ చిట్టిబాబు, అద్దంకి ఐసిటిసి కౌన్సిలర్ రమేష్ బాబు, పోలీస్ సిబ్బంది అశోక్, హెల్ప్‌టిఐ మేదరమెట్లఎంఈఏ భార్గవ్, ఔట్రిచ్ వర్కర్స్ దుర్గా, కరుణ, శ్రావణి, మల్లేశ్వరి ఏఎన్ఎం రాధా, పీర్ ఎడ్యుకేటర్స్ మేదరమెట్ల ప్రాథమిక వైద్య కేంద్రం వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




## 19 ఏళ్లలోపు పిల్లలకు నులిపురుగుల మాత్రలు అందజేయాలి

### 20న అంగన్‌వాడి సెంటర్లు, పాఠశాలలు, కళాశాల్లో మాత్రలు పంపిణీ

### అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలోని 19 ఏళ్లలోపు పిల్లలు, కిశోర బాలలకు డీవార్మింగ్ మందులు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20న అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో వీటిని ఉచితంగా ఇవ్వనున్న నేపథ్యంలో సోమవారం ఆమె సంబంధిత శాఖల అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. కాగా, జిల్లాలో మొత్తం ఈ మాత్రలు పొందేందుకు అర్హులైన వారు 5,98,048 మంది ఉన్నట్లు డాక్టర్ భగీరథీ ఈ సందర్భంగా కలెక్టర్కు తెలిపారు. వీరికి 1694 మంది ఆశాలు, 894 మంది ఏ.ఎన్.ఎ.ల ద్వారా ఆల్బెండాజోల్ మాత్రలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ దిశగా ఇప్పటికే ఆశాలు, ఏ.ఎన్.ఎం.లకు అవగాహన కల్పించామని తెలిపారు. 20వ తేదీన మాత్రలు తీసుకోని పిల్లలకు 28వ తేదీన జరిగే మాప్-అప్ రోజున తప్పనిసరిగా మాత్రలు వేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆమె చెప్పారు. కాగా, ఈ మాత్రలు వేసుకోవడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలియజేయడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యత పైనా విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

## వనమహోత్సవం చిత్త శుద్ధితో నిర్వహించాలి

### పర్యావరణ పరిరక్షణ సంస్థ పవన్ కళ్యాణ్‌కు విజ్ఞప్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో, పర్యావరణ హితంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని వాలంటీర్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ జి.వీరభద్రాచారి ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత దశాబ్దాలుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్న ప్రభుత్వాలు తాత్కాలికంగా, మొక్కుబడి కార్యక్రమంగా నిర్వహిస్తున్నారే తప్ప చిత్తశుద్ధి లోపించిందన్నారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అటవీ,పర్యావరణ శాస్త్ర సాంకేతిక మంత్రిగా ఆయనను కోరేదేమిటంటే ఈ వనమహోత్సవ కార్యక్రమంలో అత్యధికంగా అవెన్యూ ప్లాంటేషన్‌లో ఆక్సిజన్ విడుదల చేసే రావి, గానుగ ,వేప,నేరేడు, మర్రి, చింత లాంటి మొక్కలు విరివిగా నాటించాలని కోరారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా మొక్కలు నాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సంస్థ ప్రతినిధులు అమన్, అజయ్ భువన, ప్రసాద్, అనూరాధ,నాగరాజు,కరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లకు నిధులు విడుదల చేయాలని సబ్ కలెక్టర్‌కు వినతి

మార్కాపురం, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో విధులు నిర్వహించిన వీడియో గ్రాఫర్లకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో వీడియోగ్రాఫర్లుగా పని చేసిన 30 మంది వీడియో గ్రాఫర్లకు నిధులను విడుదల చేయాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు సోమవారం అర్జీ ఇవ్వడం జరిగింది. మార్కాపురం నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలలో విధులు నిర్వహించిన 30 మంది వీడియో గ్రాఫర్లకు నిధులు విడుదల చేయాలని వీడియో గ్రాఫర్ల ఇన్చార్జి దారివేముల బాబీ సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

## ప్రతీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం: ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి భాదితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీకోసంకు 94 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు సవివరంగా అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్ రావు, ఒంగోలు దిశా సీఐ షేక్ ఖాజావలి, ప్యానెల్ అడ్వొకేట్ బివి.శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రథ పరిశీలన, గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లో తూర్పు సత్రంలో నూతనం గా నిర్మిస్తున్న భావన్నారాయణ స్వామి వారి రథాన్ని పరిశీలించారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. వారి వెంట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాపట్ల పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర రావు నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు.



## 45 రోజులపాటు జరిగే రెవెన్యూ సదస్సులు

# ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాధితులకు తక్షణమే మేలు జరిగేలా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్‌కు విన్నవించారు. మొత్తంగా 155 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి పరిశీలన, విచారణ చేయాలంటూ సంబంధిత అధికారులకు పురమాయించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులు ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృతంగా



నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదవుతున్న అర్జీలలో 60 శాతం రెవిన్యూకి సంబంధించిన సమస్యలే ఉండడంతో ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. 277 రెవెన్యూ గ్రామాలలో 45 రోజులపాటు సదస్సులు జరుగుతాయన్నారు. రెవిన్యూ సదస్సుల నిర్వహణపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకో వాలని అధికారులను ఆయన ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులుగా గతం లో నియమితులైన జిల్లా అధికారులే సదస్సుల నిర్వహణ కొరకు ఆయా మండలాల కు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారని చెప్పారు. రెవెన్యూ దస్త్రాలు, రెవిన్యూ గ్రామ మ్యాప్‌లు ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలను అధికారులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తహసిల్దార్, ఎంపీడీవో, అటవీశాఖ, సర్వే ల్యాండ్స్ రికార్డుల, దేవాదాయశాఖ అధికారులతో మండల స్థాయి బృందాలను నియమించాలన్నారు. రెవెన్యూ శాఖ నుంచి ఒకరు బాధ్యులుగా వ్యవహరించాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు జారీచేసిన పట్టాదారు పాసు పుస్తకాలను తిరిగి తీసుకోవాలన్నారు. వాటి స్థానాల్లో ప్రభుత్వ చిహ్నం తో ముద్రించిన నూతన పుస్తకాలను వారికి పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. బాపట్ల జిల్లాలో సదస్సుల నిర్వహణపై పరిశీలకునిగా సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమిస్తారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో వాట్సాప్‌లో ప్రత్యేక గ్రూప్ అధికారుల కొరకు ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయి లో జరిగే ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చైతన్యం తీసుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయం అందించాలి: ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా సమస్య పరిష్కార వేదిక లో వచ్చే ఫిర్యాదులను పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశించారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఫిర్యాదు దారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను హెచ్చరించారు. ఆగస్టు 12న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమా న్ని ఎస్పీ నిర్వహించారు. ఎస్పీ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకుని, వ్రాతపూర్వకమైన అర్జీలను



అందజేశారు. వారి సమస్యలను విని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. భువివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు వంటి పలు సమస్యలపై 49 మంది ఫిర్యా దుదారులు ఎస్పీ కి వారి సమస్యలను విన్నవిం చుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యా దులను చట్ట పరిధిలో త్వరితగతిన విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామన్నారు. మహిళ సంబంధిత ఫిర్యాదులపై పోలీసు అధికారులు వేగంగా స్పందిం చాలన్నారు. పోలీస్ స్టేషన్లకు వివిధ సమస్యల పరిష్కా రం కోసం వచ్చే పిర్యాదుదారుల పట్ల మర్యాదపూ ర్వకంగా వ్యవహరించాలన్నారు. సహృదయ భావనతో ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు దారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్ల ది అద్వితీయమైన పాత్ర: ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: క్విట్ ఇండియా ఉద్యమంలో బాపట్ల అద్వితీయమైన పాత్రను పోషించిందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. బాపట్ల వాసులు పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. నాయకులు కోర్టు లో సబ్ జడ్జి కుర్చీలో కూర్చుని బాపట్ల స్వతంత్ర పట్టణమని ప్రకటించారు. ఉద్రిక్త మైన జన సమూహాలు రైల్వే స్టేషన్ పై దాడిచేసి ఇన్సులేటర్లను, టెలిగ్రాఫ్ స్తంభాలను పగులగొట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అరెస్ట్ అయ్యారు. 82 వ క్విట్ ఇండియా దినోత్సవ సందర్భంగా సోమవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆద్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల సమరయోధుల శిలాఫలకం వద్ద ఆనాటి నాయకులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల తహసీల్దార్ కృష్ణకాంత్, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, నాయకులు పమిడి భాస్కరరావు, గోలపల శ్రీనివాసరావు, హనుమాన్జి, బి.బాబురావు, టీ. భాస్కరరావు, కారుమూరి ఆంజినేష్, జీడుగు బాల కోటేశ్వరరావు, ఒంగోలు రత్తయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంజీవని అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులకు అరుదైన గౌరవం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నిస్వార్ధమైనటువంటి సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ ఫేస్ యూనివర్సిటీ జర్మనీ ప్రకాశం జిల్లా గిద్దలూరు కేంద్రంలోని ఉన్నటువంటి సంజీవిని అనాథ వృద్ధాశ్రమం నిర్వాహకులు ఓబులాపురం రాజశేఖర్‌కి అరుదైన గౌరవం దక్కింది. ఆటో తోలుకుంటూ జీవనం సాగిస్తున్నటువంటి ఓబులాపురం రాజశేఖర్ గిద్దలూరులో సంజీవిని అనాథ వృద్ధాశ్రమానికి మరియు సంజీవని ఎడ్యుకేషన్ గురుకుల స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వహిస్తున్నారు. కడప జిల్లాలో బద్వేల్




పోరుమామిళ్ల ప్రాంతాలలో ఎంతోమందికి ఆకలి తీర్చడం జరిగినది. కరోనా సమయంలో ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతూ ఆకలితో అనుమతిస్తూ ఉన్న వారిని గుర్తించి వారికి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగి నది. మా సంజీవిని అనాథ వృద్ధాశ్రమం సంజీవిని ఎడ్యుకేషన్ గురుకుల స్వచ్ఛం ద సంస్థకు గుర్తింపు తీసుకొచ్చి నటు వం టి దాతలకు పేరుపేరునా కృతజ్ఞత అభినందనలు తెలుపుకుంటున్నాము. పాండిచ్చేరి అవార్డు ప్రధాన కార్యక్రమానికి సహకరిం చినటువంటి దాతలు శ్వేత శారీస్ పాండు రంగస్వామి సూర్య వంశా వళి సురేష్ సుబ్రహ్మణ్యం సహకా రంతో పాండిచ్చేరి వెళ్లి అవార్డు స్వీకరించడం జరిగినది.

## జిల్లా ఎస్పీని కలిసిన ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఏఆర్ దామోదర్‌ని గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి పుష్పగుచ్చం అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.




# గౌరవ డాక్టరేట్ పొందిన కార్తీక్

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు మండలం కోడిపర్రు గ్రామానికి చెందిన కార్తీక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నండూరి కార్తీక్ గౌరవప్రదమైన డాక్టరేట్ అందుకున్నారు.ఆదివారం హైదరాబాద్ ఆర్టిసి క్రాస్ రోడ్డు లో గల సిటీ కల్చరల్ సెంటర్ లో మనం ఫౌండేషన్ ప్రొద్దుటూరు వారు ఏర్పాటు చేసిన 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కార్తీక్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి కార్తీక్ కు గౌరవప్రదమైన డాక్టరేట్ ను డా.లయన్ బాబు, మిరియం జాతీయ చైర్మన్ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ మిషన్ మోడీ రాష్ట్రీయ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి,డాక్టర్ అంబటి కృష్ణ మూర్తి నేషనల్ ప్రెసిడెంట్ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్,బూర్గుల మధుసూదన్ మాజీ న్యాయమూర్తి మల్కాజిగిరి,ప్రొఫెసర్ ఎన్ కనకరత్నం కుప్పం,ఎన్.వి రఘువీర్ ప్రతాప్ ఫారెస్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,డాక్టర్ మూసా అలీ ఖాన్,నటుడు నిర్మాత సామాజిక కార్యకర్త,డా.ఎం ఆర్ చౌదరి,వడ్లపట్ల సినిమా నిర్మాత నటుడు మా అస్సో సభ్యుడు డా.కటకం భాస్కర్ గుప్తా అమీర్‌పేట్ అంతర్జాతీయ వైశ్య సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కమిటీ కో-చైర్మన్ గాచీర హనుమాన్ దేవాలయం ట్రస్ట్ సభ్యులు,జె ఎస్ ఎస్ బ్రహ్మానందాచారి,జె కె ఆర్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్,రాధిక అడ్వకెట్ ల చేతులమీదుగా అందించారు.ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ 78వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నేను చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి మనం ఫౌండేషన్ వారు డాక్టరేట్ ఇవ్వడం జరిగిందని,డాక్టరేట్ ప్రదానం చేసిన మనం ఫౌండేషన్ కె చక్రవర్తి కి ప్రముఖులకు,కార్తీక్ ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ కళ,సేవా రంగాల వారు పాల్గొన్నారు.

## సత్తా చాటిన తెలుగు తేజం తెన్నేటి



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంలో స్పీకర్‌గ పార్లమెంట్ సభను పూర్తి స్థాయిలో నిర్వహించాలంటే చాలా అనుభవం అవసరం అలాంటిది మొదటిసారి పార్లమెంట్‌కు ఎన్నికైన బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ లోకసభ పానెల్ స్పీకర్ గా ఎంతో సమర్ధంగా సభను నడిపారని, తెలుగోడి సత్తా చాటిన తెలుగు తేజం తెన్నేటి కృష్ణ ప్రసాద్ అని పలువురు ప్రశంసలు అందుకుంటున్నారు.

## ఆనంద్ కుమార్‌ను సత్కరించిన షాలెం రాజు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ కమిషనర్‌గ బాధ్యతలు చేపట్టిన పులపాక ఆనంద కుమార్(ఐ ఆర్ ఎస్)ను గ్రేస్ ఫౌండేషన్ అధినేత, తెలుగుదేశం పార్టీ నాయకులు ఖైతేపల్లి షాలేంరాజు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.విశాఖపట్నంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆనంద్ కుమార్‌ను ఆయన ఛాంబర్ లో షాలెం రాజు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి,బొకేలు అందించారు.ఈ కార్యక్ర మంలో ప్రముఖ న్యాయవాది మురళి, అత్తోట రమేష్ తదితరులు పాల్గొని ఆనందకుమార్ ను అభినందించారు.

## హర్ ఘర్ తిరంగా మనందరి బాధ్యత

**- మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్**



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: 2024 ఆగస్టు 15 భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారతదేశమంతా ఆగస్టు 12 వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించబడుచున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై ప్రతి పౌరుడు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేయాలని భారత స్వాతంత్ర్య సంబరాలు స్ఫూర్తిని కలిగించాలని, జాతీయ సమైక్యతను కాపాడటం మనందరి బాధ్యత అని అన్నారు. బాపట్ల పురపాలక సంఘ కమిషనర్ వి నిర్మల్ కుమార్. పట్టణ ప్రజలు, పురపాలక సిబ్బంది తో 13. 8. 2024 ఉదయం పాత బస్టాండ్ నుండి తిరంగా ర్యాలీ కార్యక్రమములో ప్రతి ఒక్కరూ ఈ పండగలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సీసీ డ్రెయిన్ శంకుస్థాపనచేసిన శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కోడూరు గ్రామంలో సీసీ డ్రెయిన్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అఫ్జల్, గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ , పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు మరియు తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోత్సాహక బహుమతులు అందజేస్తా

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





ఉలవపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని అన్ని కళాశాలలు, ఉన్నత పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన మొదటి 3 విద్యార్థులకు తన సొంత నిధులతో ప్రోత్సాహక బహుమతులు అందజేస్తానని కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక జీ.వీ.ఎస్.ఎమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పాఠ్యపుస్తకాల కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏడాది మధ్యలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసేవారని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ ఏడా ది ప్రారంభంలోనే పుస్తకాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రులు ఎంతగా కష్ట పడుతున్నారో ప్రతి విద్యార్థి తెలుసుకొని వారి ఆశయాలు,కళలు ఫలిం చేలా చదివి మంచి భవిష్యత్తును పొందాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. విద్యార్థులందరూ ఇష్టంతో చదివి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు తెలిపారు. హేచరీస్ యాజమాన్యాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న హెచ్చరిస్ యాజమాన్యానికి అభినందించారు. యాజమాన్యాల ప్రతినిధి సుబ్బుజీ మాట్లాడుతూ విద్యార్థులు ఎంతమంది చేరిన తమ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి పాములు, తేళ్ళు తిరుగుతున్నాయని అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం 140 మంది విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేశారు. ముందుగా కళాశాల అధ్యాపక బృందం ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపీచంద్ ప్రకాష్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వర రావు, సంధ్యా, హెచ్చరిస్ ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలి

## ఎంపీడీవో రామచంద్రరావు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగే కార్యక్రమాన్ని సర్పంచులు, పంచా యతీ కార్యదర్శులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సిహెచ్ రామచంద్రరావు అన్నారు. వెలిగండ్ల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో సోమవారం సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందస్తుగా మహా త్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ఎంపీడీవో సిహెచ్ రామచంద్ర రావు అధ్యక్షత వహించి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పడిందని దీంతో గ్రామాల అభివృదే లక్ష్యంగా పెట్టుకొని గ్రామ పంచాయతీలు మెరుగుపడి అభివృదిదిశలో నడవడమే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని విధాలుగా గ్రామాలకు సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో పంచాయతీ కార్య దర్శులకు, సర్పంచు లకు శిక్షణ తరగతులు నిర్వహి స్తున్నారని గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించి ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా చూడాలన్నారు. నూతనంగా ప్రభు త్వం ఏర్పడడం వలన ప్రత్యేకంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీ కార్యద ర్శులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి గ్రామాల్లో ఏ సమస్య వచ్చిన తీర్చే విధంగా ఉండా లన్నారు. సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు కలిసికట్టుగా గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రామచంద్ర రావు, మండల పరిషత్ పర్యవేక్షణ అధి కారి మహ బూబ్ బాషా, సీనియర్ అసిస్టెంట్, ఖాదర్ బాషా, మం డల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్య దర్శులు, గ్రామ పంచాయతీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## జలప్రళయంగా భైరవకోన జలపాతం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన జలపాతం సోమవారం సాయంత్రం ఎగువప్రాంతంలో కురిసిన వర్షానికి జలపాతం జలప్రళయంగా ఉదృతంగా ప్రవహిస్తున్నది. రెండుకొండల మధ్య నయాగరా జలపాతంను తలపించేలా ఉదృతంగా నీటిప్రవాహం ప్రవహిస్తూ శ్రీ త్రిముఖ దుర్గాంబ అమ్మవారి దేవస్థానం ముందు ఆవరణమంతా జలప్రవాహం ఉదృతంగా ప్రవహించడంతో కొన్నిగంటలపాటు అర్చకులు దేవస్థానం సిబ్బంది రాలేకపోయారు. గత కొన్నినెలలుగా భైరవకోన జలపాతం వద్ద నీరు తక్కువగా పడుతుండటంతో భక్తులు పర్యాటకులు తక్కువసంఖ్యలో వస్తున్నారు. సోమవారం ఎగువన కురిసిన వర్షానికి జలప్రవాహం ఉధృతంగా ప్రవహించడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే అశోక్ రెడ్డి లక్ష్యం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి లక్ష్యమని వారి సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కొంగలవీడు రోడ్డు, పూసల బజారులో ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కా రానికి మంచినీటి బోరును మంజూరు చేయిం చటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి బోరును ప్రారంభించారు. త్రాగునీటి సమస్య పై వెం టనే స్పందించి బోరు మంజూరు చేయించిన ఎమ్మె ల్యేకి స్థానిక మహిళలు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

# దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, వయోవృద్ధులకు శ్రవణ యంత్రాలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన ప్రజా సమస్య - పరిష్కార వేదికలో జిల్లాలోని పలువురు దివ్యాంగులు, వయోవృద్ధులు తమకు మూడు చక్రాల సైకళ్ళు, శ్రవణ యంత్రములు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమిమ్ అన్సారియాకి విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ వి భిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి. అర్చనని తగు చర్యలు నిమిత్తం ఆదేశించారు. దీనితో సహాయ సంచాలకులు వారు దరఖాస్తుదారులైన రుద్రపాటి ఏలేషా, పాలేటి ప్రభుదాసు, సోమవరపు స్టీఫెన్, యామర్తి రాజా, కుంచాల ఎలేషా,సోమేపల్లి హిమబిందు, రామదుర్గం బాల వెంకటేశ్వర్లు, మేడ రామ కృష్ణ, సయ్యద్ బాషా అను 9 మంది దివ్యాంగులకు మూడు చక్రాల సైకళ్ళు,బెజవాడ వెంకట సుబ్బమ్మ, పబ్బిశెట్టి శ్రీరామ్ మూర్తి పాలేటి చిన వెంకటేశ్వర్లు, ఇరువురి వెంకటేశ్వర్లు అను 4గురు వయోవృద్ధులకు శ్రవణ యంత్రములను సమకూర్చారు. వీరందరికీ కలెక్టరేట్ ప్రాంగణంలో గౌరవ జిల్లా కలెక్టర్ఏ తమిమ్ అన్సారియా ఐఏఎస్ వారి చేతుల మీదుగా మూడు చక్రాల సైకిళ్ళు,శ్రవణ యంత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చనతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహనే ఆరోగ్యకరమైన జీవన సంస్కృతి



నగరం, మేజర్‌న్యూస్: మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో ప్రభుత్వ నిబద్ధతకు నాషాముక్త్ భారత్ నిదర్శనంగా నిలుస్తోందని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అన్నారు. సోమవారం కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ల ద్వారా నాషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఆయా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించే యువత మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నిరోధించి, అవగాహన కల్గించటంతో ఆరోగ్యకరమైన జీవన సంస్కృతిని పెంపొందించుకోవచ్చున్నారు. అనంతరం క్యాడెట్లతో నాషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ వి. సాంబమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏ మృతికి సంతాపం తెలిపిన తహశీల్దార్



రేపల్లె, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చోడయపాలెం గ్రామ రెవెన్యూ సహాయకులు మేడికొండ మాధవరావు సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. వీఆర్‌ఏ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు వీఆర్‌ఏ పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మట్టి ఖర్చుల నిమిత్తం 25000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్.ఐ. రాంబాబు, వి ఆర్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## కర్రసాము జాతీయ స్థాయి పోటీలకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంపిక



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: కర్రసాము 14 వ రాష్ట్ర స్థాయి పోటీలలో చెరుకుపల్లి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజయం సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులను స్కూల్ ఛైర్మన్ పైన%శీ% ఏడుకొండల రెడ్డి సోమవారం అభినందించారు.అండర్ 11,అండర్ 14,అండర్ 17 విభాగాల్లో డి.వేదాక్ష చౌదరి,ఎం.తేజన్ రెడ్డి,వై.చేతన్,వై.రాఘవ్,ఆర్.షణ్ముఖ వంశీ,ఎం.మోక్ష నాథ్ లు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి గోవాలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ఎంపిక అయిన విద్యార్థులను స్కూల్ వైస్ ఛైర్మన్ పైనం గణేష్ రెడ్డి,స్కూల్ కార్యదర్శి పైనం సాయి రంగారెడ్డి, పి.డి. నాంచారయ్య లు అభినందించారు.

# శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు ప్రారంభం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయితీ బాపయ్య నగర్‌లోని చౌడేశ్వరి కాలనీలో జయంతి అమావాస్య సందర్భంగా శ్రీ చౌడేశ్వరి అమ్మవారి పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగినది. కీ.శే.పేరిశెట్ల అబ్బయ్య తాతలు ధర్మపత్ని శివ సాంబ తృతీయ కుమారుడు పేరిశెట్ల రాఘవరావు ధర్మపత్ని కోమలిచే గత రెండు సంవత్సరాలు క్రిందట సుమారు 50 లక్షల తోటి నిర్మించిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా సోమవారం కీ.శే.పేరిశెట్ల తాతల చతుర్ధ కుమారుడు పేరిశెట్ల కృష్ణ ప్రసాద్ ధర్మపత్ని విమల కుమారి (హైదరాబాద్) అమ్మవారి జయంతి మహోత్సవ పూజా



కార్యక్రమంలో పాల్గొని అత్యంత వైభవంగా జరిపారు. అమ్మవారి దర్శనం చేసుకుని ఆశీస్సులు తీసుకున్న పెద్దలు బండ్ల తిరుమలా దేవి జడ్పిటిసి వేటపాలెం, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షులు బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం కుర్మారాహుల్జి అధ్యక్షులు బండ్ల బాబు అసోసియేట్ ప్రెసిడెంట్ యారాసు అరుణ బాబు, ప్రధాన కార్యదర్శి ఒలుకుల మోహనరావు, దేవల మనో బ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాసిక జగన్, కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు దొగుపర్తి భీమయ్య, దొగుపర్తి రాజేష్, పిచ్చుక చెన్నకేశవ, జె.మల్లేశ్వరరావు, గుత్తి వెంకటే శ్వర్లు, భోగుపర్తి వెంకట సుబ్బారావు, పందిళ్ళపల్లి, కుమారస్వామి, బి.రామ లక్ష్మి, పి.ప్రసన్నలక్ష్మి, వి.సరోజ, పి.రేణుక, డి.లక్ష్మీ పార్వతి, బి.గౌరీరత్నం తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించడంలో సర్పంచులు అవగాహన కలిగి ఉండాలి

**ఎంపీపీ ఎం. విజయనిర్మల హరినాథ్ బాబు**

నిజంపట్నం, మేజర్‌న్యూస్: సర్పంచికి ప్రమాణ స్వీకారం చేసి మూడు సంవత్సరాలు కావస్తుందని పంచాయితీలలో ప్రజలకు కావాల్సిన అవసరాలు అడిగిన వెంటనే స్పందించి సమస్యలు తీర్చిన నాడే సర్పంచులకి మంచి సర్పంచి అనేది గుర్తింపు వస్తుందని ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు పేర్కొన్నారు. ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్పంచుల కార్యదర్శులకు అవగాహన శిక్షణ కార్యక్రమం మొదటి రోజు సోమవారం హరినాథ్ బాబు పాల్గొని ప్రసంగిస్తూ సర్పంచ్ అంటేనే గ్రామానికి ప్రథమ పౌరుడు అన్నారు. ప్రజల అవసరాలు డ్రైనేజ్ ,త్రాగునీరు, వీధి దీపాలు, రోడ్లు, ఏర్పాటు చేసిన నాడే మంచి సర్పంచిగా గుర్తింపు వస్తుందన్నారు ఈ సందర్భంగా వర్షాకాలం తరు ణంలో ప్రజలకు విశ్వ జ్వరాలు ప్రబలకుండా గ్రామంలో అక్కడక్కడ కుంటలలో ఉన్న మురుగు నీటిని బయటికి పంపి వేసి శాని



టేషన్ ద్వారా గ్రామ పురవీధులు శుభ్రం చేయాలన్నారు. అంతేకాక ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయాలన సర్పంచులనుకోరారు. అనంతరం జ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఏవో డివి రమేష్ బాబు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, మండలంలోని గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, అధికా రులు పాల్గొన్నారు.

# పట్టభద్ర సంఘం ఆత్మీయ అభినందనలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో వేటపాలెం మండలం పందిళ్ళపల్లి వాసి ఊటుకూరి వెంకట నాగ ప్రసన్న కుమార్ నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, విజయవాడ కేంద్రం కమాండెంట్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని కలిసి అభినందించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు ఉంటవి అని చెప్పారు. ఈ విభాగం ప్రధాన లక్ష్యము ఎక్కడైనా విపత్తులు జరిగినప్పుడు ప్రాణులను కాపాడటమే ప్రధాన కర్తవ్యం అని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ విభాగంలో పనిచేయడం అనేది దైవ కృపగా భావిస్తూ, ప్రతి ప్రాణిని అనగా మానవులను, వన్యప్రాణులను అన్నిటిని కూడా కాపాడటంలో ఎంతో సమన్వయం పాటిస్తూ, అందరిని సమీకృతం చేసుకుంటూ సౌమ్యతతో కాపాడటం అనేది ఈ నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ భాధ్యత. ఈ సందర్భంగా జాతీ



య విపత్తుల విభాగం ద్వారా ఇంకా ఎంతో సేవలను అందించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం సహాయ కార్యదర్శి చుండూరి నాగాంజనేయులు, ఉటుకూరి శ్రీమన్నారాయణ, ఊటుకూరు సుబ్బారావు, మంచికంటి వెంకటేశ్వర్లు, క్రేన్ సత్యం తదితరులు ప్రసన్న కుమార్‌ను కలసి అభినందించడం జరిగినది.

## బిజెపి హార్ ఘర్ తిరంగా ర్యాలీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దేశస్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు రాష్ట్రబిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదేశాలు జిల్లాబిజెపి అధ్యక్షుడు శివారెడ్డి సూచనలతో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం ఆధ్వర్య ంలో సోమవారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణం లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ ఆర్.కొం డారెడ్డి, ఉపాధ్యాయులు, టిడిపి బిజెపి జనసేన నాయకులు స్థానిక మెయిన్ స్కూల్ విద్యార్థులు మువ్వన్నెల జెండాలు చేతబట్టుకుని భారత్ మాతకుజై వందేమాతరం జిందాబాద్ ప్రతిఇంటిపై జాతీయ జెండా ఎగరాలి అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన రహదారి వెంబడి ర్యాలీ నిర్వహించారు. హార్ ఘర్ తిరంగా కార్యక్ర మంలో



భాగంగా ప్రతిఇంటిమీద మువ్వన్నెల జాతీయజెండా రెపరెపలాడాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఇఓ కొం డారెడ్డి, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమ ణయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్లవెంకట సత్యం, సిఎస్ పురం పంచాయతీ ఉపసర్పంచ్ పాములపాటి నరస య్య, సుబ్బయ్య, ఉపాధ్యాయులు టి.శ్రీనివాసులు, డి.సు బ్బారాయుడు, పి.మాలకొండయ్య, సురేష్, శోభారాణి, రామిరెడ్డి, టి.రమేష్, సీఆర్పీ వి.సతీష్, స్థానికులు పాల్గొన్నారు.

## అధ్యాపక పోస్టులకు ఆహ్వానం



పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్, బోటనీ, కంప్యూటర్ సైన్స్ బోధించుటకు అతిధి అధ్యాపకులను ఆహ్వాని స్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. సావిత్రి తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కనీసం 55శాతం మార్కులు కలిగి ఎన్.ఈ. టి/ఎస్.ఈ.టి ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, అర్హత కలిగిన వారు ఈ నెల 21న తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఇంటర్వ్యూకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు. అప్లికేషన్స్ పంపుట కు ఈ నెల 17వ తేది చివరి తేదని, ఇంగ్లీషులో మాత్రమే బోధించాలన్నారు.

## 108 ఎంప్లాయిస్ యూనియన్ ఆర్థిక సాయం



టంగుటూరు, మేజర్‌న్యూస్: జిల్లాలోని కురిచేడు మండలం పైలెట్ ఆబిద్ వలి మరణించిన అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక భరోసా అందించిన 108 ఎంప్లాయిస్ యూనియన్ ప్రకాశం జిల్లా కురిచేడు లొకేషన్ నందు పనిచేస్తున్న 108 అంబులెన్స్ పైలెట్ ఆబిద్ వలి అనుకూల పరిస్థితుల వలన మరణించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా అందిస్తూ 108 అంబులెన్స్‌లో పనిచేస్తున్న ఎంప్లాయిస్ అందరూ జిల్లా వ్యాప్తంగా వారికి తోచిన ఆర్థిక సహాయాన్ని దాదాపు 88 వేల రూపాయలను కలెక్ట్ చేసి సోమవారం వారి కుటుంబానికి అందించడం జరిగి ంది. అంతేకాకుండా పైలట్ కుటుం బానికి ఏఈ ఎంఎస్ యాజమాన్యం తరపున దాదాపు 7వేల రూపాయలు ప్రకాశం జిల్లా నుండి అందించి మొత్తం 95 వేల రూపాయలను వారి కుటుం బానికి ప్రకాశం జిల్లా 108 ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ద్వారా జిల్లా కమిటీ అధ్యక్షులు దర్గా మస్తాన్ వలి, ప్రధాన కార్యదర్శి వి.గాలి రెడ్డి, ట్రెజరర్ కే.ఆదాం, పొదిలి డివిజన్ సభ్యులు నరేష్, మస్తాన్ వలి, మెహబూబ్ బాషా, కురిచేడు ఇఎంటి యోహాన్, పైలట్ రెహమాన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శిశు మరణాల కట్టడి పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రత్యేక దృష్టి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాల యం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్. విజయమ్మ ఆధ్వ ర్యంలో జిల్లాలో జరిగిన శిశు మరణా లపై సంబంధిత ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిం చినారు. విజయమ్మ మాట్లాడుతూ వైద్య సిబ్బంది గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు తదనంతరము పుట్టిన బిడ్డ పట్ల తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గర్భిణిగా ఉన్నప్పుడు



వారికి అవగాహన కల్పించాలని బిడ్డలకు సకాలంలో అన్ని రకాల టీకాలు వేయించేటట్లు గర్భిణీల కు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బ ందికి ఆదేశాలు ఇచ్చారు. ఈ సమాఎేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శేషు కుమార్, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం అధికా రిని డాక్టర్ రోహిణి రత్నశ్రీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఇంటూరి



గుడ్లూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు మండల కేంద్రంలో సోమవారం జొన్నలగడ్డ వారి దేవరకొలుపు కార్యక్రమములో పాల్గొని చెన్నకేశవ స్వామికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ వంశస్థులు మరియు గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, వలేటివారి పాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం పువ్వాడి వేణు, రావూరి వేణు, పారా జనార్ధన్, చెన్నారెడ్డి మహేష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన సబ్‌కలెక్టర్

కందుకూరు, మేజర్‌న్యూస్: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సహకార శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులతో సోమవారం కందుకూరులో ర్యాలీ నిర్వహించారు. కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఈ ర్యాలీ పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగినది. ర్యాలీ దారి పొడవునా విద్యార్థులు, విద్యార్థినుల హర్ ఘర్ తిరంగా నినాదంతో దద్దరిల్లినది. విభాగేయ సహకార అధికారి కె.రావిచంద్రా రెడ్డి, ఉపవిభాగేయ సహకార అధికారి కె.వి.సుబ్బారావు, ఇతర సహకార సిబ్బంది, ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, సిబ్బంది, డిప్యూటీ తహసీల్దార్లు వి.బ్రహ్మయ్య, కె.లక్ష్మీ ప్రసన్న, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, పిడిసిసి బ్యాంక్ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.



# "సూక్తి సుధలు" గ్రంథం ఒక ఆణిముత్యం : ఆచార్య విస్తాలి శంకరరావు





అద్దంకి మేజర్‌న్యూస్: సూక్తి సుధలు గ్రంథం ఒక ఆణిముత్యం అని ఆచార్య విస్తాలి శంకరరావు అన్నారు. శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన విద్వాన్ జ్యోతి చంద్రమౌళి రచించిన సూక్తి సుధలు ఖండ కావ్యం ఆవిష్కరణ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వి.లక్ష్మీనారాయణ సభాహ్వానంతో కార్యక్రమం ప్రారంభమైంది. ప్రధానోపాధ్యాయిని డి.సువర్ణ పద్మావతి అధ్యక్షతన జరిగిన సభలో మద్రాసు యూనివర్సిటీ తెలుగు శాఖాధ్యక్షులు, ముఖ్యఅతిథి అయిన ఆచార్య విస్తాలి శంకరరావు గ్రంధావిష్కరణ చేసి తొలి ప్రతిని పి.యి.టి మక్కెన నాగయ్య కు అందజేశారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ సూక్తి సుధలు ఖండకావ్యం ఒక ఆణిముత్యమని, అది అన్ని వయసుల వారు ఆచరించదగిన పారాయణ గ్రంథమని, అటువంటి గ్రంథాన్ని తనకు విద్యాబుద్ధులు నేర్పించిన తన గురువులకు అంకితమివ్వడం ఆదర్శవంతమైనదని తెలిపారు. గ్రంథ సమీక్షకులు రిటైర్డ్ ఆర్జెడి యు. దేవపాలన మాట్లాడుతూ సూక్తి సుధలు గ్రంథం నేటి సమాజంలో జరిగే అసమానతలకు అద్దం పట్టే విధంగా ఉందని, ఈ పద్యాలు ఈనాటికీ సమాజంలో జరిగే మార్పులు, నేటి చరిత్రను గుర్తుకు తెచ్చే విధంగా రచించారని తెలిపారు. మరో గ్రంథ సమీక్షకులు అన్నమనేని వెంకటరావు మాట్లాడుతూ ఈ గ్రంథంలో ఆనాటి అస్పృశ్యత నుండి, అంబేద్కర్ నుండి, నేడు జరుగుతున్న అఘాయిత్యాల వరకు గురజాడ అప్పారావు, విప్లవ కమ్యూనిస్టు నాయకుడు తరిమెల నాగిరెడ్డి ఇలా దేనిని వదలకుండా అన్నింటిని సందేశాత్మకంగా చెప్పారని తెలిపారు. సభాధ్యక్షులు ప్రధానోపాధ్యాయులైన డిఎస్ పద్మావతి మాట్లాడుతూ ఇటువంటి మంచి ఖండకావ్యాన్ని తమ హైస్కూల్లో జరపటం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. పాఠశాల సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు గ్రంథ రచయిత జ్యోతి చంద్రమౌళిని ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో వీరవల్లి సుబ్బారావు, డాక్టర్ చుక్కా నాగభూషణం, డాక్టర్ కాకాని సుధాకర్, దివాకర్ దత్తు, చప్పిడి వీరయ్య, జి.వీరాంజనేయులు, చెన్నుపల్లి నాగేశ్వరరావు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, జ్యోతి రమేష్, ఎందరో సాహితీ ప్రియులు హాజరయ్యారు.

# సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపి వేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ డిపో ప్రాంతంలో సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానిక ప్రజలు సోమవారం అడ్డుకున్నారు.సెల్ టవర్ నిర్మాణం జరగడం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఇక్కడ నిర్మాణం జరగడానికి వీల్లేదు అంటూ నిర్మాణ పనులు నిలిపివేయాలని నినాదాలు చేశారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ ఆ ప్రాంతానికి చేరుకొని సెల్ టవర్ నిర్మాణము వలన ఎటువంటి ఇబ్బంది ఉండదని పనులు యధావిధిగా కొనసాగుతాయని స్థానికులకు తెలిపారు. దీంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి అని చెప్పిన మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఉన్నతాధికా రులు చొరవ తీసుకొని సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సెల్ టవర్ నిర్మాణ పనులు కొనసాగిస్తే ఆందోళన చేపడతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ఆదిలక్ష్మిని కలిసిన టిడిపి, జనసేన నేతలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: నూతన తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మిని సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో టిడిపి,జనసేన నాయకులు మర్యాద పూర్వకంగా కలసి బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు కోతి కోటేశ్వరరావు,ఎస్.కొండలరావు, ఏ.చేజర్లయ్య, ఎం.వేణుబాబు, జనసేన నాయకులు సాయిని బుజ్జి, దాసరి వెంకట్రావులు తహసీల్దార్ ఆదిలక్ష్మిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



# పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ



అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంకు కాలనీలోని గిరిజన గురుకుల పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ కార్యక్రమం సోమవారం జరిగింది.రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ కురిచేటి వెంకటసుబ్బారావు( చిన్ని) ధర్మపత్ని అలేఖ్య జ్ఞాపకార్థం ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాలకు మైక్ సెట్ బహుకరించినందుకు కురిచేటి వెంకట సుబ్బారావు అభినందనీయులని పేర్కొన్నారు.అనంతరం మీవక్తలు మాట్లాడుతూ హాస్టల్లో చదువుకునే విద్యార్థులు మంచి అలవాట్లుతో, క్రమశిక్షణతో బాగా ఇష్టపడి కష్టపడి చదివి మంచి స్థితికిరావాలని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ పురుషోత్తం మాట్లాడుతూ రోటరీ వారు గతంలో కూడా తమ స్కూల్‌కి అవసరమైన సహాయం చేశారని, ఇపుడు మైక్ సెట్ ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళి సుధాకర రావు, చిన్ని మురళీ కృష్ణ, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, అళహరి హరిప్రసాద్, పువ్వాడ రామకోటేశ్వరావు, అన్నంగి సుబ్బారావు, తమ్మన శ్రీనివాసరావు, కొల్లా భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దాత కురిచేటి వెంకటసుబ్బారావుని రోటరీ సంస్థ సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది శాలువాతో సత్కరించారు.

# పంచాయితీ కార్యదర్శులకు సర్పంచ్‌లకు ఫ్రెషర్ శిక్షణా తరగతులు



పంగులూరు, మేజర్‌న్యూస్: గ్రామాలలో పారిశుద్ధం, పరిశుభ్రత, నీటి పారుదల, విద్యుత్ సరఫరా పలు అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో టి.రమేష్ తెలిపారు. పంగులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో టి రమేష్ ఆధ్వర్యంలో రిఫ్రెషర్ శిక్షణాతరగతులు పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు మూడు రోజులు జరిగే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్,మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొదటిరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండల విస్తరణాధికారి గ్రామపంచాయతీలకు సంబం ధించిన పలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రొజెక్టర్ ద్వారా శిక్షణా ఇవ్వటం జరిగింది. కార్యక్రమంలో యం.పి.పి. తేళ్ళ నాగమ్మ,వైస్ యంపిపి యర్రం శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్‌కుమార్, విస్తరణ అధికారి బి.రాంబాబు పలుగ్రామాల సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి వంటసామాగ్రి బహుకరణ



అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం గౌడపాలెం అంగన్ వాడీ కేంద్రానికి అంజిరెడ్డి జ్ఞాపకార్దం కుక్కర్, స్టీల్ బిందే, గ్లాసులు బహుకరణ కార్యక్రమం సోమవారం జరిగింది. అద్దంకి మండలపరిషత్ మాజీ ఉప మండలాధ్యక్షులు స్వర్గీయ ఈదా అంజిరెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు మణికేశ్వరం మాజీ సర్పంచ్ ఈదా శ్రీనివాసరెడ్డి బహుకరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు హుస్సేన్ భాషా, ఫేమస్ టైలర్ మీరావళి, అద్దంకి మండల నాయకులు విప్పర్ల వెంకటేశ్వరరావు, అంగన్ వాడీ టీచర్ టి పార్వతి, లబ్దిధారులు పాల్గొన్నారు.



ఒంగోలులోని నీటి పారుదల శాఖ కార్యాలయంలో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ పై ఇరిగేషన్ ఎస్.ఈ అబుతలీంతో పలు అంశాలను చర్చించిన తెలుగుదేశంపార్టీ యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి

\- ఒంగోలు, మేజర్‌న్యూస్

# 'ప్రతి చుక్క - ఎక్కువ పంట' పథకం అమలకు చర్యలేవి...?

## పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'ప్రతి చుక్క-ఎక్కువ పంట' పథకం అమలకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశంలో పథకం అమలు, లక్ష్యాలు, విజయాలు, కరువు ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి, పథక లాభాలపై అవగాహన గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ సహాయక మంత్రి రాంనాద్ ఠాకూర్ వివరణ ఇచ్చారు. వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థం పెంపు లక్ష్యంతో, పంట ఉత్పాదకత అదాయాన్ని పెంచుటకు సూక్ష్మ నీటిపారుదల సాంకేతికతను ప్రోత్సహించుటకు మరియు రైతులకు అవగాహన కల్పించుటకు ప్రభుత్వం 'ప్రతి చుక్క-ఎక్కువ పంట' పథకాన్ని 2015-16 నుండి రాష్ట్ర కృషి వికాస్ యోజన క్రింద అమలు చేయుచున్నదని తెలిపారు. ఈ పథకంలో సూక్ష్మ నీటిపారుదల సాంకేతికతతో, గత 5 సంవత్సరాలలో దేశం మొత్తంలో 48,02,579 మంది రైతుల 53,68,297 హెక్టార్ల భూమి వినియోగంలోకి రాగా, ఆంధ్రప్రదేశ్‌లో 2,73,888 మంది రైతుల 3,09,111 హెక్టార్ల భూమి వినియోగంలోకి వచ్చిందని తెలిపారు. కాగా ప్రకాశం జిల్లాలో 31,384 హెక్టార్ల భూమి వినియోగంలోకి వచ్చిందని తెలిపారు. నితి ఆయోగ్ సంస్థ ఆధ్యాయనం ప్రకారం పొలంలో నీటి వినియోగ సామర్థ్యం, పంట ఉత్పాదకత, ఉపాది అవకాశాల సృష్టి, రైతుల ఆదాయం పెంపు వంటి జాతీయ ప్రాధాన్యతలు కలిగి ఉన్నాయని తెలిపారు. నీటి కొరత భూగర్భ జలాలు లేని మైదాన ప్రాతాలలో సూక్ష్మ నీటిపారుదల సాంకేతికత వినియోగానికి ప్రాధాన్యతను ఈ పథకం ఇస్తుందని, కృషి విజ్ఞాన్ కేంద్రాలు రైతులకు పలు పంటలపై శిక్షణతో పాటు క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించి సమర్ధవంత నీటిపారుదల పద్దతులు, సాంకేతికతను తెలియజేస్తాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# రెవెన్యూ సదస్సు చేపట్టడం శుభ పరిణామం

**వైసిపీ ప్రభుత్వంలో ఇబ్బందులకు గురైన రైతులు**

**రెవెన్యూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన గొట్టిపాటి లక్ష్మి**



దర్శి,మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు చేపట్టడం శుభ పరిణామం అని, గత వైసిపీ ప్రభుత్వ హయాంలో రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేశారని, మన ప్రజా ప్రభుత్వంలో ఆవిధంగా జరగ కుండా చూడాలని కలెక్టర్ తమీమ్ అన్సారీయాను దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. ప్రకాశం భవన్ నందు సోమవారం కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులో జిల్లా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి జిల్లాలోని శాసనసభ్యులతో కలసి దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సదస్సులు ఈ నెల 15 నుంచి 45 రోజుల పాటు నిర్వహణ, మరో 45 రోజుల్లో పరిష్కారం. 90 రోజుల టార్గెట్ ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేయడమేనని అన్నారు. ముఖ్యంగా ప్రజలకు రెవెన్యూశాఖ తోటే ఎక్కువగా పనులు ఉంటాయి. భూవివాదాలు, పొలాల తగా దాలు, ఆన్లైన్లో ఎక్కడ పోవడం లోన్లు తీసుకోవడానికి ఆటంకాలు భూముల అమ్మకునేటప్పుడు రిజిస్ట్రేషన్ల కు ఇబ్బందులు వీటన్నింటినీ పరిష్కరించాల్సింది రెవెన్యూ సిబ్బంది మాత్రమే చిన్న చిన్న పనులు కోసం రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిప్పుకునే సాంప్రదా యానికి స్వస్తి పలకాలి పాస్ పుస్తకాల కోసం నెలలు తరబడి తిప్పుతున్నారు ఆ విధానానికి స్వస్తి పలికి సుల భతరంగా ప్రజలకు పాస్ పుస్తకాలు అందించేందుకు కృషి జరగాలని ఆమె కోరారు తమ పొలాలను అమ్ముకున్నప్పుడు సర్వేలు కొలతలకు రావడానికి కాలయాపన చేస్తున్నారు. అలాంటి పరిస్థితులన్నీ మారాలి తమ పొలం అమ్ముకుంటే రిజిస్టర్ అవ్వాలంటే ఆన్లైన్లో తన పొలం కనిపించని పరిస్థితులు ఉన్నాయి. ఎమ్మార్వో డిజిటల్ సైన్ పేరుతో ఇబ్బందులు ఎదుర వుతున్నాయి సిబ్బంది మారినప్పుడల్లా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది ఎవరి పొలం పై వారికి హక్కు లేకపోవడం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ పరిస్థితులన్నీ మారాలి. ముఖ్యంగా అసైన్డ్ భూములు పూర్వికులు నుండి వస్తున్న పట్టా భూములు, డీకే పట్టాలు ఆక్రమించుకున్న భూములు వీటన్నింటిపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి ముఖ్యంగా మా దర్శి ప్రాంతంలో అనేక గ్రామాలలో పూర్వికులు నుండి సాగు చేసుకుంటున్న భూములు ఉన్నాయి అయితే రిజిస్ట్రేషన్లు మాత్రం అవడం లేదు కొన్నిచోట్ల పాస్ బుక్ అయితే ఇచ్చారు లోన్లు తీసుకోవాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే రిజిస్టర్లు రిజిస్ట్రేషన్లు జరిగేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి. గత వైసిపి ప్రభుత్వంలో అందరు నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నట్లు మా దృష్టికి వచ్చింది వాటిపై కూడా సమగ్రంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకొని పేదలకు ఆ భూములు అందేందుకు చర్యలు తీసుకోవాలి ఈ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ పరమైన భూవివాదాలకు స్వస్తి చెప్పేందుకు దోహదపడే విధంగా ఉండాలని కోరుకుంటున్నానని డాక్టర్ లక్ష్మి అన్నారు.ప్రతి సమస్య ను ప్రతి రైతును ఈ రెవెన్యూ సదస్సు ద్వారా వారి సమస్యలను మానవతావాదంతో సత్వరం పరిష్కరిం చేందుకు కృషి చేయాలని కోరుచున్నాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్య ప్రసాద్ ఈ బహుత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం శుభపరిణామంగా రైతులు ఎంతో మేలు చేసే విధంగా ఉంటుంది అందుకు అధికారాంతరాంగం అంతా పనిచేయాలని కోరుకుంటున్నానన్నారు.




## జిల్లా ఎస్పీ దామోదర్‌ను కలిసిన నగర నూతన సిఐలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఒంగోలు రూరల్ సర్కిల్ సీఐ ఎన్. శ్రీకాంత్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని కలిసి మొక్కను అందజేశారు. రూరల్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, హైవేలపై రోడ్డు యాక్సిడెంట్స్ నివారణ, మహిళలు/పిల్లలు భద్రతకు తీసుకోవాల్సిన కట్టుదిట్టమైన చర్యలు, నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల దిశా నిర్దేశం చేశారు. అదే విధంగా సాధారణ బదిలీల్లో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన వై.పాండురంగారావు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలు టౌన్ పరిధిలో ట్రాఫిక్ కంట్రోల్‌కు ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకోవాలని, డ్రంక్, డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్ స్పీడింగ్ వంటి ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన చేసే వాహనదారులపై తగిన చర్యలు తీసుకోవాలని, వాహన దారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

## జిల్లా ఎస్పీ దామోదర్‌ను కలిసిన మాగుంట రాఘవరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను టిడిపి యువ నేత మాగుంట రాఘవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. అనంతరం పలు విషయాలు మాట్లాడుకున్నారు.

## డొక్క సీతమ్మ నిత్య అన్నదానం అభినందనీయం

**- టి.వి శ్రీరామమూర్తి -**




ఒంగోలు, మేజర్‌న్యూస్: టిడిపి సీనియర్ నాయకులు టి.వి శ్రీరామమూర్తి, సుబ్బలక్ష్మి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. జనసేన జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడ బాలనాగేంద్రం ఒంగోలు నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన కార్యక్రమంలో సోమవారంతో 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆ ఆదర్శ దంపతులకు జడా శాలువాతో సత్కరించారు. శ్రీరామమూర్తి పెళ్లి రోజు సందర్భంగా ఒక్క రోజు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కోశాధికారి పల్లపోతు వెంకటేశ్వర్లు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కొల్లిపల్లి సురేష్, ఆకుతోట చంద్ర, టిడిపి, జనసేన నేతలు ఉన్నారు.

# పొదిలిలో భారీ వర్షం

**ఒంగోలు కర్నూల్ జాతీయ రహదారిపై నిలిచిన వర్షపు నీరు**

**ఆనంద వ్యక్తం చేసిన అన్నదాతలు**

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో ఒంగోలు కర్నూలు జాతీయ రాదారిపై వర్షపు నీరు నిలిచిపోయాయి. పట్టణంలో సైడ్ కాలువలు లేకపోవడంతో వర్షపు నీరు రోడ్లపై నిలిచి చెరువులను తలపించాయి. దీంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత కొన్ని రోజులుగా ఎండలు వేసవిని మరిపిస్తుండడంతో రైతుల పంటలు ఎండు ముఖం పట్టాయి. సోమవారం సాయంత్రం ఒకసారిగా భారీ వర్షం కురవడంతో అన్నదాతల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. మొత్తం మీద మండలంలో రెండు గంటల పాటు కురిసినవర్షం అటు అన్నదాతలకు, ఇటు ప్రజలకు ఊరట ఇచ్చింది.







## ఎస్ఆర్ రంగనాథన్ జయంతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ పితామహులు స్వర్గీయ ఎస్సార్ రంగానాథన్ జయంతిని పురస్కరించుకొని గ్రంథపాలకుల దినోత్సాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో జాతియ జెండాలా ప్రదర్శన నిర్వహించి స్వాతంత్ర్య సమర వీరులను స్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## 117జిఓ రద్దుచేసి పనిసర్దుబాటు చేయాలని ఫ్యాప్టో వినతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం 117జిఓను రద్దు చేసిన తరువాత మాత్రమే పనిసర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని అంతవరకు సర్దుబాటు అంశాన్ని వాయిదా వేయాలని మండల ఎపిటిఎఫ్ యుటిఫ్ అధ్వర్యంలో ఫ్యాప్టో నాయకులు సోమవారం మండల రెండవ విద్యాశాఖ అధికారి ఆర్.కొండారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గతంలో ఉన్న జిఓనెంబర్ 53ప్రకారం సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని అదేవిధంగా సర్దుబాటు ప్రక్రియ మాన్యువల్ గా నిర్వహించాలని వికలాంగ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండ లంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సిరిగిరి కుటుంబాన్ని పరామర్శించిన అన్నా రాంబాబు



రాచర్ల, మేజర్‌న్యూస్: విధులు నిర్వర్తిస్తూ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా అసువులు బాసిన ఏఆర్ కానిస్టేబుల్ సిరిగిరి రవికుమార్ కుటుంబ సభ్యులను గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైస్సార్సీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు సోమవారం రాచర్ల మండలం అనుములపల్లె గ్రామంలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రవికుమార్ సోదరుడు అనుములపల్లె సర్పంచ్ రమేష్‌ను కూడా పరామర్శించి, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు ఆహ్వానం

రాచర్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రాచర్ల పంచాయతీ పరిధిలోని ఫారం గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల పాఠశాలలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ టీ.మేరీ కుమారి తెలిపారు. ఐదవ తరగతిలో ప్రవేశానికి ఈ దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఐదవ తరగతిలో ప్రవేశించే ఎస్సీ విద్యార్థినిలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఈనెల 14వ తేదీ లోపు మాత్రమే ఈ అవకాశం ఉందని ఆమె తెలిపారు. కాబట్టి మండలంలోని ఎస్సీ విద్యార్థినిలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పూర్తి వివరాలకు పాఠశాల ప్రిన్సిపల్ సంప్రదించాలని తెలిపారు.

# అయ్యా మమ్మల్ని ఆదుకోండి



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న శానిటరీ వర్కర్లకు గత ఆరు నెలలుగా తమ జీతాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో అప్పులు చేసి మరి తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని శానిటేషన్ వర్కర్లు వెల్లడించారు. జీతాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి తమ జీతాలను చెల్లించాలని శానిటేషన్ వర్కర్లు వేడుకుంటున్నారు. ఆరు నెలలుగా జీతాలు చెల్లించక పోయిన విధులకు సక్రమంగా హాజరవుతూ తమ విధులు నిర్వహిస్తున్నామని శానిటరీ వర్కర్లు తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి తమ జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని శానిటరీ వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యలో రాణించిన విద్యార్థికి చిరు సత్కారం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: విద్యలో రాణించి అనతి కాలంలో ఉద్యోగం సాధించిన పూర్వపు విద్యార్థి యక్కంటి ఈశ్వర రెడ్డిని లక్ష్మక్కపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొట్టె వెంకట జగన్ బాబు చిరుకానుకతో సత్కరించే కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వి.జగన్ బాబు మాట్లాడుతూ ఎక్కంటి ఈశ్వర రెడ్డి ఓబాయి పల్లెగ్రామానికి చెందిన వాడని, ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఉన్నత విద్యను అభ్యసించి సీఏ ఇటీవలపూర్తి చేశాడన్నారు. అనంతరం హైదరాబాదులోని ఏయూ బ్యాంకులో సుమారు పదిలక్షల రూపాయల ప్యాకేజిల ఉద్యోగం సంపాదించాడన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న ప్రతి ఒక్కరికి ఈశ్వర రెడ్డి స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. ఇష్టపడి, కష్టపడి చదివిన ప్రతి ఒక్కరు జీవితంలో సంతోషాన్ని పొందుతారన్నారు. చదువుకు పేదరికం అడ్డురాదన్నారు. ప్రాథమిక విద్యా విద్యార్థులకు పునాది అన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎస్కే సుకూర్, సన్మాన గ్రహీత, పూర్వపు విద్యార్థి ఎక్కంటి ఈశ్వరరెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెజిబివిలో డ్రగ్స్ రహిత సమాజంపై విద్యార్థినులకు అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నేటియువతే దేశాభివృద్ధికి దిశా నిర్దేశకులు అని అందులో భాగంగా డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎస్ఐ బి.ప్రేమ్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయం ఇంటర్మీడియట్ విద్యార్థినులకు మాదకద్రవ్యాల వలన కలిగే నష్టపరిణామాలు అదేవిధంగా సోషల్ మీడియాను అలవాటుపై జరిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు చేసుకోకుండా దూరంగా ఉండాలని డ్రగ్స్ వలన శారీరక మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నట్లు అదేవిధంగా జీవితాలు సర్వనాశనం అవుతాయని సమాజంలో మాదకద్రవ్యాల కలిగే నష్టాలను వివరించి డ్రగ్స్ రహిత సమాజానికి కృషిచేయాలని అదేవిధంగా సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అన్నారు. అనంతరం ఎస్ఐ కెజిబివి సిబ్బంది విద్యార్థినులచే డ్రగ్ రహితంగా ఉంటామని డ్రగ్స్ రహిత సమాజం లక్ష్యంగా పనిచేసి మాదకద్రవ్యాలను నిర్మూలించి దేశాభివృద్ధికి తమవంతు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రేమ్ కుమార్, కెజిబివి యస్ఓ షేక్ రేష్మా, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వితంతు పింఛన్లపై అవగాహన కలిగి ఉండాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: వితంతువులు వితంతు పింఛను పథకంపై అవగాహన కలిగివుండాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎంఆర్ గిరిజన కాలనీలో రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి కె.భరత్ చంద్ర నేతృత్వంలో సోమవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వితంతువులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి వితంతు పెన్షన్ అందని వాళ్ళు మరల అప్లై చేసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో ఏడవ సచివాలయం సంక్షేమం మరియు అభివృద్ధి కార్యదర్శి వాసు బాబు, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, జి.ఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలు తనిఖీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల అన్ని అంగన్వాడీ కేంద్రాలను జిల్లా ఐసిడిఎస్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్.వెంకట్రావు సోమవారం ఆకస్మిక రికార్డ్ తనిఖీ నిర్వహించి అటెండెన్స్ రిజిస్టర్, బాలామృతం అన్ని పోషకాహాలు సమృద్ధిగా అందుతున్నాయా లేవా అని రికార్డుల పరిశీలించారు. అంగన్వాడి టీచర్స్ ఆయాలకు ప్రీ స్కూల్ పిల్లలకు కల్చరల్ యాక్టివిటీస్ ప్రతిరోజు ఏర్పాటు చేస్తూ, సమయపాలన పాటిస్తూ తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ గాలి శివ, లలిత, పద్మావతి, సత్యనారాయణమ్మ ఆయాలు సావిత్రి పేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శిక్షణ తరగతులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామ పంచాయతీ అభివృద్ధిపై శిక్షణ తరగతులు సోమవారం ఎంపీడీఓ నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు దోర్నాల మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధిపై పలు సూచనలు చేశారు. 3 రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాసర్ రెడ్డి తెలిపారు.

## గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామా పంచాయితీల అభివృద్ధి పై సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని హనుమంతునిపాడు మండల అభివృద్ధి అధికారి కే.లలిత అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కే.లలిత మాట్లాడుతూ సర్పంచులు, పంచాయతీ కార్యద ర్శులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మం డల పరిపాలన అధికారి కృష్ణారావు, ఎస్.కే.షరీఫ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సర్పం చులు సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కూడాలి అరుణా దశరథ, కత్తి రాజారావు, తదితర గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండలంలో మోస్తారు వర్షం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో ఓ మోస్తారు వర్షం కురిసింది సోమవారం సాయంత్రం ఆకాశం మేఘావృతమై కొద్దిసేపటికే చల్లటి గాలులతో వర్షం ప్రారంభమైంది. గత మూడు రోజులుగా విపరీతమైన ఉష్ణోగ్రత ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డ ప్రజలు వర్షం కురుస్తున్న ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఈ వర్షం వల్ల వేసిన పైరుకు సజ్జా, కంది ఉపయోగపడుతుందని రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు.

# ప్రణాళిక ద్వారా పంచాయతీల అభివృద్ధికి కృషి చేయండి



కొమరోలు, మేజర్‌న్యూస్: జిపిడిపీ శిక్షణ తరగతుల ద్వారా ఏర్పాటు చేసుకున్న ప్రణాళికల ద్వారానే గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ అమూల్య సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిపిడిపీ శిక్షణ తరగతుల్లో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఏవో శ్రీనివాస కుమార్ అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జిపిడిపీ శిక్షణ తరగతుల ద్వారా గ్రామ పంచాయతీ సర్పంచ్లకు వారి యొక్క విధులు, విధానాలు, బాధ్యతలు, అలాగే పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించాల్సిన బాధ్యతలు, విధానాలు తెలియ జేస్తూ, సర్పంచులు కార్యదర్శులు ఇద్దరూ సమన్వయంతో గ్రామ పంచాయతీ అభివృద్ధికి, పంచాయతీకి కేటాయించిన నిధులను అనుసరించి పంచాయతీ అభివృద్ధికి, పంచాయతీలోని సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని పంచాయతీల అభివృద్ధికి తోడ్పడే విధంగా ఇటువంటి శిక్షణ తరగతులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలియజేశారు. అనంతరం ఈఓఆర్డి ఆదాం షఫీ మాట్లాడుతూ పంచాయతీలకు కేటాయించిన నిధులను ఏవిధంగా వినియోగించాలి పంచాయతీలు అభివృద్ధి చేసుకోవడానికి ఏ విధమైన నిధులను సమకూర్చుకోవాలి తదితర అంశాలపై సభ్యులకు వివరించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇటువంటి శిక్షణ తరగతులను ప్రజా ప్రతినిధులు, అధికారులు అవగాహన చేసుకుని, సమన్వయంతో ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని పంచాయతీలు అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు శిక్షణ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాల్ని ఎంపీడీవో టీ.పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి హెూసరారెడ్డి, జడ్పిటిసి బివి రాజయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో టీ.పార్వతి మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

అలాగే గ్రామాలలో చెత్త ద్వారా సంపద సృష్టించుకునే విధానాన్ని మరియు గ్రామాలలో ఆదాయ మార్గాన్ని అన్వేషించి గ్రామాల అభివృద్ధికి వచ్చే ఆదాయ మార్గాలను సృష్టించుకోవాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలలో టిఓటిలుగా యుఓఆర్డి రామాంజనేయులు, రమేష్ బాబు, డిజిటల్ అసిస్టెంట్లు పి.జగదీష్, జి.భరత్, ఏ.గురు ప్రసాద్ రంగనాయకులు, ఈ కార్యక్రమాన్ని డిస్ప్లే ద్వారా ఈఓఆర్డి రామాంజనేయులు, సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు వివరించారు.

# శాఖ గ్రంథాలయంలో డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ జయంతి



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక శాఖా గ్రంథాలయం మార్కాపురం నందు సోమవారం స్వర్గీయ డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని గ్రంథ పాలకుల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఆజాది కా అమృత్ మహెూత్సవ్ (హర్ ఘర్ తిరంగ) వేడుకలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే జాతీయ జెండాల ప్రదర్శన ఏర్పాటుచేయటం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ ఒంగోలు వారు సరఫరా చేసిన మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠ్యపుస్తకములను ప్రదర్శనలో ఏర్పాటు చేయడం జరిగినది ఈ పాఠ్య పుస్తకములను పాఠకులు ఉపయోగించుకొన వలసినదిగా గ్రంథ పాలకులు జి.వి.శివారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు ఉపాధ్యాయులు ఓ.వీరారెడ్డి, 40మంది జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమమునకు సహకరించిన ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డికి, వీరారెడ్డికి గ్రంథ పాలకులు జీ.వి.శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ఎస్ఆర్ రంగనాథన్ జయంతి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్వర్గీయ ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని గ్రంథపాలకుల దినోత్సవాన్ని శాఖ గ్రంథాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆజాదికా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో జాతీయ జెండాల ప్రదర్శన నిర్వహించి స్వాతంత్ర్య సమర వీరులను స్మరిం చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వర రావు, సెయింట్ పీటర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథ పాలకుల దినోత్సవ వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ పితామహులు ఎన్.ఆర్.రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని గ్రంథ పాలకుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రంగరాధన్ చిత్రపటానికి గ్రంథ పాలకులు కే.సత్యనారాయణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగనాథన్ గ్రంథాలయాల అభ్యున్నతకు చేసిన సేవలపై విద్యార్థులకు గ్రంథ పాలకులు సత్యనారాయణ వివరించారు. తదుపరి విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు.

## వెస్సో సంస్థ పేదలకు సహాయం



మార్టూరు, మేజర్‌న్యూస్: తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలలో ఎంతో మంది పేదలకు సహాయ సహకారాలు అందిస్తున్న వెస్సో సంస్థ ప్రతినిధులు బంగారు తాతారావు పూర్ణచంద్రరావు విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్ అధినేత పెంటా శ్రీనివాసాచారి అమ్మ ఆశ్రమానికి విచ్చేసి వృద్ధులకు అన్నదానం జరిపించారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా అనంతాచారి(బాబు) మార్టూరు సంఘ సభ్యులు పాల్గొన్నారు వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులను కలిసిన అప్పిశెట్టి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులుని గిద్దలూరు భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ (శేఖర్)ను మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియచేశారు.



## 18న జన విజ్ఞాన వేదిక వార్షిక జిల్లా మహాసభలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీవిద్య కోచింగ్ సెంటర్ నందు జన విజ్ఞాన వేదిక పట్టణ కమిటీ సమావేశం పట్టణ గౌరవాధ్యక్షులు చక్కిలం శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి.శరత్ మాట్లాడుతూ ఈనెల 18న మార్కాపురంలో జరగనున్న జిల్లా వార్షిక మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శి కే.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులందరూ మహాసభలకు హాజరు కావాలన్నారు. జనవిజ్ఞానవేదిక మండల అధ్యక్షులు కే.సుధాకర్ మాట్లాడుతూ మహాసభల సందర్భంగా మ్యాజిక్‌షో, సైన్స్ ప్రదర్శనలు ఉంటాయన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ మహాసభలలో ప్రజల్లో సైన్స్ ప్రచారానికి భవిష్యత్తు కార్యక్రమాలను రూపకల్పన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక పట్టణ యూత్ నాయకులు జె.శేఖర్, మద్రిపూడి రామకృష్ణ హాజరయ్యారు.

## పిల్లలు నడవడికపై దృష్టి పెట్టాలి :ఎస్ఐ సుమన్




దర్శి, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు తమ పిల్లలు నడవడికపై దృష్టి పెట్టాలని, పిల్లలు చేస్తున్న స్నేహాలు, తోటి వారి పట్ల ప్రవర్తిస్తున్న తీరు గమనించి సరైన మార్గంలో నడిపించాలసిన తల్లిదండ్రులు పై ఉందని దర్శి ఎస్ఐ సుమన్ కోరారు. సమాజంను పట్టి పిడుస్తున్న మాదక ద్రవ్యాలపై లయోల కాలేజ్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్ వలన కలుగు ప్రమాదాలు గురుంచి తెలియచేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ అంథోని పాల్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. లయోల కాలేజీ వద్ద నుండి గడియార స్థంభం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించారు.

## ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టర్‌కు వినతి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 12 గంటలకు ఆశా కార్యకర్తల సమస్యల గురించి కలెక్టర్‌కి వినతి పత్రం ఈ సందర్భంగా షేక్ ఖాసిం జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనము రూ.26వేలు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆశా కార్యకర్తలకు ఇవ్వాలని, వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఏఎన్ఎంల నుండి వేధింపులు ఆపాలని, ఆశా కార్యకర్తలకు నోట్స్‌లు, రికార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పద్మావతి, ఎస్.నరసమ్మ, జే.అరుణకుమారి, ప్రమీల పాల్గొన్నారు.

## 1006 పొగాకు బేళ్లు కొనుగోలు

కొండేపి, మేజర్‌న్యూస్: కొండపి వేలం కేంద్రంలో సోమవారం 1006 పొగాకు బేళ్లను కొనుగోలు చేసినట్లు వేలం నిర్వహణాధికారి జి.శివ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని జువ్విగుంట, అయ్యవారిపాలెం, తంగెళ్ల, జాళ్లపాలెం, పీరాపురం గ్రామాలకు చెందిన రైతులు వేలం కేంద్రానికి 1225 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 1006 బేళ్లను కొనుగోలు చేశారు. మిగిలిన 219 బెళ్లను వివిధ కారణాల చేత తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.358, కనిష్ఠ ధర రూ.205, సరాసరి ధర రూ.300.17 పలికిందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి





వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: అతివేగంగా లోడు వస్తున్న లారీ ఢీకొనటంతో స్కూటీపై పయనిస్తున్న ఇరువురిలో ఒక మహిళ మృతి చెందిన సంఘటన వేమూరు మండలం పెరవలిపాలెం గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.వేమూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెరవలిపాలెం గ్రామ శివారు మలుపులో లోడు లారీ ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీకొట్టిన ప్రమాదంలో స్కూటీ పై ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళల్లో ఒకరు అక్కడికక్కడే మృతిచెందారన్నారు.పెరవలి పాలెం గ్రామానికి చెందిన కూచిపూడి జ్యోతి కుమార్తె,శ్వేత తన తల్లిని చూసేందుకు చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామం నుండి పెరవలిపాలెం గ్రామానికి వచ్చింది. తల్లిని చూసి తిరిగి వెళ్లేటప్పుడు తన స్కూటీపై తల్లి కూచిపూడి జ్యోతిని కూడా వేజండ్లకు తీసుకువెళుతున్న సందర్భంలో పెరవలి పాలెం గ్రామ శివారు మలుపులో ఎదురుగా వస్తున్న లోడ్ లారీ స్కూటీని ఢీకొందన్నారు.దీంతో తల్లి జ్యోతి రోడ్డు పై పడిపోగా, జ్యోతి(39)మెదడుకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది.సంఘటనా స్థలానికి చేరుకున్న వేమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.దీంతో మృతురాలి బంధువులు,కుటుంబ సభ్యులు మృతురాలికి న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నట్టు తెలియ వచ్చింది.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేమూరు సర్కిల్ పరిధిలో ని పలువురు సిబ్బంది పెరవలిపాలెం చేరుకున్నట్లు పలువురు తెలిపారు.

## సీఐ హరికృష్ణను కలసిన టీడీపీ శ్రేణులు




కర్లపాలెం,మేజర్‌న్యూస్: బాపట్ల రూరల్ సర్కిల్ సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హరికృష్ణను తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.సిఐ హరికృష్ణకు పూలమాలలు ,శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి, మాడా శ్రీనివా సరావు, ఎం.బుల్లియ్య, కాగిత విజయరాజు, మునిపల్లి చిన్న తదితరులు ఉన్నారు.

## బగళాముఖీఅమ్మవారి చీరలు అమ్మకం ద్వారా పెరిగిన ఆదాయము



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖీ అమ్మవారి దేవస్థానంలో భక్తులు సమర్పించిన చీరలను ది 11-8-2024 తేదీ ఆదివారం రోజు ఉదయం 9 గంటల నుండి ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారిచే బహిరంగంగా వేలం పాట నిర్వహించగా ఆలయానికి విచ్చేసిన అనేకమంది భక్తులు చీరలను బహిరంగ వేలం పాటలు పొంది ఉన్నారు. దేవస్థానమునకు చెందిన 200 చీరలు వేలంలో పెట్టగా వాటి మీద రూ.. 48,700అమ్మకం ద్వారా ఆదాయము లభించినది ఈ కార్యక్రమంలో భక్తిలో దేవస్థానం సిబ్బంది ఆలయ పూజారులు పాల్గొన్నారని కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.

## చందోలు నూతన ఎస్సైగా ఆర్ స్వామి శ్రీనివాస్



పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చందోలు నూతన ఎస్సై గా ఆర్.స్వామి శ్రీనివాస్ ఆదివారం నాడు బాధ్యతలు చేపట్టారు.ఆర్.స్వామి శ్రీనివాస్ గతంలో గుంటూరు ఎస్బిలో విధులు నిర్వహించారు. చందోలు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గా విధులు నిర్వహించినటువంటి అనిల్ కుమార్ బదిలీలు కారణంగా చెరుకుపల్లి వెళ్లారు.

## విద్యార్థులు గంజాయి జోలికి వెళ్లొద్దు



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణ పరిసరాల్లో అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ అహ్మద్ జానీ హెచ్చరించారు. సోమవారం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ సందర్భంగా ఆయన మాట్లాడారు.గంజాయి,మట్కా, గుట్కా, పేకాట, సైబర్ నేరాలు ఇసుక అక్రమ రవాణా వంటి చర్యలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదన్నారు. విద్యార్థులు గంజాయి జోలికి వెళ్లి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. బహిరంగ మద్యపానం పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పట్టణంలో పటిష్టమైన పోలీసుల నిఘా ఉంటుందన్నారు.కాలేజీల వద్ద ఆకతాయిలపై ప్రత్యేక దృష్టి పెట్టి సివిల్ దుస్తుల్లో పోలీసుల నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు.శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు.వాహనంపై ట్రిపుల్ రైడింగ్ , హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు పంపడం ఖాయమన్నారు.

## కె.వి.నరసయ్య లక్ష్మమ్మ హైస్కూల్ మాజీ చైర్మన్ ఇరగనికి ఘన సన్మానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పియంసి మాజీచైర్మన్ ఇరగని మాధవరావును సోమవారం ఉపాధ్యాయులు నూతనంగా ఎన్నికైన విద్యాకమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాధవరావును పాఠశాల తరపున శాలువాతో సత్కరించి గత రెండు సంవత్సరాలుగా విద్యాకమిటీ చైర్మనుగా పాఠశాల అభివృద్ధికి విశేషకృషి చేశారని అదేవిధంగా విద్యార్థులకు అన్నివిధాలా సహకరించి విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధ చూపేవారని అంతేకాకుండా పాఠశాలకు సంబందించిన సమస్యలను మాధవరావు దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సమస్య పరిష్కారానికి ప్రత్యేకచొరవ చూపించి పరిష్కరించే వారని పాఠశాల అభివృద్ధి విద్యార్థుల సంక్షేమానికి చైర్మన్‌గా మాధవరావు కృషి మరువలేమని తెలిపి పాఠశాలకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు అన్నివిధాలా సహకరించినందుకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత ఇరగని మాధవరావు, ప్రధానోపాధ్యాయుడు యన్.తిరపతయ్య, ఉపాధ్యాయులు, నూతన పియంసి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రమేష్ మరణం విద్యా రంగానికి తీరని లోటు






కర్లపాలెం, మేజర్‌న్యూస్: విశ్రాంత ఉపాధ్యాయులు రామినేని రమేష్ అకాల మరణం చాలా బాధాకరమని బాపట్ల జిల్లా యుటిఎఫ్ కోశాధికారి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం సింగపూర్లో తమ పిల్లల వద్ద ఉంటున్న ఈయనకు గ్యాస్ ప్రాబ్లం వలన ఆకాల మరణం పొందారు. ఈ సందర్భంగా మండల యూటీఎఫ్ సంఘ ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా యుటిఎఫ్ నాయకులు సంతాపం తెలియజేశారు,నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల అభివృద్ధికి ఆయన కృషి గణనీయమన్నారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద యుటిఎఫ్ స్తూపం దగ్గర ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్ర మంలో ప్రభాకరరావు ,ఇనకోళ్ల పోలీస్ రావు,డేవిడ్ ,రాఘవేంద్రరావు,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కోదండరామ స్వామి వార్షికోత్సవం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దుబగుంట గ్రామంలో నిర్మించిన శ్రీ కోదండరామస్వామి ఆలయం ప్రధమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా సోమవారం దేవస్థానంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. హెూమం, అభిషేకం, కుంభాబిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. టిడిపి దూబగుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు దయిండే శివశంకర్, ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసులు, ఐ టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దయిండే హనుమంతరావు, ఉడుముల నాగార్జున, దయిండే తిరుపతయ్య, చితనపూడి నర్సారెడ్డి, దయిండే కొండలరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 3వ వార్డు కౌన్సిలర్ పెన్నా నాగమ్మ అనారోగ్యంతో మృతి



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరంకు చెందిన 3వ వార్డు కౌన్సిలర్ పెన్నా నాగమ్మ (73) అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, కమీషనర్ టివి రంగారావు, జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, కౌన్సిలర్లు దేవకి రాజీవ్, రామనబోయిన ప్రశాంతి శ్రీనివాస్, శ్రీరామ్ సతీష్, తమ్మనేని సుజాత, దేవరాజ్, వైసీపి నాయకులు గొబ్బిళ్ళ శ్రీనివాసులు, దాసరి మురళి, నక్కా రామకృష్ణ, షఫి ఆజాద్, దేవకి రాజేష్‌లు భౌతికా యాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కౌన్సిలర్‌గా వార్డులో అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆమె మృతి వైసీపికి తీరని లోటన్నారు. కుటుంబ సభ్యుల ను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ట్యాబ్ ఆధారిత పరీక్షలు పరిశీలన



కంభం, మేజర్‌న్యూస్: స్థానిక గురుకుల పాఠశాలలో సోమవారం నిర్వహించిన సిబియస్ఈ ట్యాబ్ ఆధారిత బేస్ లైన్ పరీక్షలను మండల విద్యాశాఖ అధికారి-1 బి.మాల్యాద్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ట్యాబ్ ఆధారిత అసెస్మెంట్ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలకు బాసటగా ఉంటుందనీ, ఉన్నత విద్యకు ఉపయుక్తమని అన్నారు. 10 తరగతి విద్యార్థులకు ఆఫ్ లైన్ విధానంలో నిర్వహించే అసెస్మెంట్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను అంచనావేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చాముండేశ్వరి, సిఆర్పి రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలి

**- సిఐ వెంకటేశ్వరరావు**



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు సిఐ కె.వెంకటేశ్వరరావు స్థానిక పోలీస్ స్టేషన్ను సోమవారం సందర్శిం చారు. సిఐ పోలీస్ సిబ్బందితో సమా వేశం నిర్వహించి తగు సలహాలు, సూ చనలు ఇచ్చారు. అనంతరం మండ లంలోని కరేడు గ్రామస్తులతో సమావే శం నిర్వహించి సైబర్ మోసాల పట్ల, రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించారు. ప్రజలందరూ ఎలాంటి గొడవల్లో పాల్గొనకుండా సామరస్యంగా మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ఏ.బాజిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రైవర్ మృతిపై కేసు నమోదు

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని గ్రానైట్ క్వారీలో లారీ డ్రైవర్ మృతిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.త్యాగరాజు తెలిపారు. దస్తగిరి గ్రానైట్ క్వారీలో ఇంకొల్లు మండలం ఇడుపులపాడు గ్రామానికి చెందిన అట్లూరి రత్తయ్య (41) గత 14 సంవత్సరాల నుండి లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 11న రాయిని క్వారీ ర్యాంపు నుండి లారీలోకి లోడ్ చేసే క్రమంలో క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్ల బం డరాయి ఒకవైపుకి ఒరిగిపోయి లారీకి, క్వారీ ర్యాంపుకు మధ్యలో సదరు లారీ డ్రైవర్ అట్లూరి రత్తయ్య తలపై పడి బలమైన గాయం అయ్యిం ది. స్థానిక ప్రైవేట్ హాస్పిటల్‌కి చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా అప్పటికే మరణించాడని డాక్టర్ నిర్ధారించినట్లు మృతుని కుమా రుడు అట్లూరి రమేష్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై త్యాగరాజు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం నందు రిఫ్రెషర్ ట్రైనింగ్ సర్పంచ్లు, పంచాయితీ కార్యదర్శులు గ్రేడ్1 నుండి 5 వరకు3 రోజులు ఈనెల 12 నుండి 14వ తేది వరకు నిర్వహించుటలో భాగంగా సోమవారం ఉదయం 10 గంటలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్ర పటములకు హాజరైన అందరూ సిబ్బంది నివాళులు అర్పించిన అనంతరం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులలో భాగంగా గ్రామ పంచాయితీ విధులు, నిర్వహణ, బాధ్యతల గురించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఎస్ శర్మ, బి.రమేష్, పంచాయితీ కార్యదర్శి మరియు ఇంచార్జ్ విస్తరణా ధికారి, వేటపాలెం వారు సంబంధిత సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చియున్నారు. ఈ శిక్షణా తరగతులకు అందరూ పంచాయితీ కార్యదర్శులు, కందేటి రమణ, సర్పంచ్ రామన్నపేట, ఐటిసి సెర్ప్ నుండి ఎన్.నారాయణ హాజరయ్యారు.

## సరిగ్గా 90 ఏళ్ల క్రితం బాపట్లను సందర్శించిన బాబు రాజేంద్రప్రసాద్



పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: గాంధీజీ నడయాడిన మంతెన వారిపాలెం గ్రామంలో రాష్ట్ర రాజకీయ పాఠశాల ఏర్పాటుచేశారు. 1911లో ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య భావన్నా రాయణ స్వామి దేవాలయంలో సమావేశం నిర్వహిం చారు. కను పర్తి వరలక్ష్మమ్మ ఆధ్వర్యంలో రాట్నలక్ష్మీ వ్రతాలు చేసి స్వాతంత్ర్య సమరంలో అనేకమంది మహిళలు భాగస్వాములయ్యారు. క్విట్ ఇండియా ఉద్య మంలో భాగంగా 1942 ఆగస్టు 12న రైల్వేస్టేషన్‌పై దాడులు జరిగాయి. 1934లో భారత తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ బాపట్లను సందర్శించారు. 1936లో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ బాపట్లను సందర్శించారు రైల్వేస్టేషన్ వద్ద బహిరంగ సభలో మాట్లాడారు.

## బిఆర్‌కే హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చీరాల విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల యలమంచిలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో మండల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీ పరీక్షలలో కొత్తపేట విఆర్కే హైస్కూల్ విద్యార్థులకు, వక్తృత్వ పోటీ లలో సీనియర్ విభాగంలో ఎం.సహస్ర 9 క్లాస్ జూనియర్ విభాగంలో జి.వెంకట అక్షయ్ 7 క్లాస్ ప్రథమ స్థానం, అలాగే వ్యాసరచన పోటీల్లో సీనియర్ విభాగంలో ఏ. సాయి సాహితీ 9 క్లాస్ తృతీయ స్థానం పొందారు. ఈ సందర్భంగా స్కూల్ ఎండి, కరస్పాండెంట్ రాధాకృష్ణ, స్కూల్ సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## పేకాటరాయుళ్లు అరెస్టు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాచవారి పాలెం గ్రామ ఎస్సీ కాలనీలో సోమవారం పేకాట ఆడుతున్న ఏడుగురిని ఎస్సై మహేష్ అదు పులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.4500లు సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మీ గ్రామంలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతు న్నట్లయితే ప్రజలు వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని కోరారు.

# విద్యార్థి హత్య కేసును చేదించిన పోలీసులు

- ◆ మీడియాకు వివరాలు వెల్లడించిన జిల్లా అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్
- ◆ 6 అరెస్టు, పరారీలో మరో ఇద్దరు నిందితులు
- ◆ కేసు చెందించిన అధికార, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఆదినారాయణపురంలో ఈ నెల 6 వ తేదీన జరిగిన విద్యార్థి హత్య కేసు కలకలం సృష్టించిన సంగతి పాఠకులకు తెలిసిందే. అయితే మృతుడు స్నేహితుడు కోడూరి మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రెండవ పట్టణ పోలీసులు కేసును ఛాలెంజ్ గా తీసుకొని దర్యాప్తు చేశారు.ఈ మేరకు కేసు విచారణలో భాగంగా సోమవారం టూ టౌన్ పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. ఈ విషయంపై స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. చీరాల మండలం ఈపురిపాలెం గ్రామానికి చెందిన సయ్యద్ అమీన్ ఆరిఫ్ (18) మరియు తన స్నేహితుడు కొండూరు సత్య మనోజ్ ఇద్దరు ఈ నెల 6న రాత్రి సుమారు 9:45 సమయంలో మృతడు సైకిల్ పై తన స్నేహితుడు మనోజ్ మోటార్ సైకిల్ మీద, ఆదినారాయణపురం మీదగా వెళ్ళుచుండగా వారి వెనకనే ముద్దాయిలు ప్రయాణిస్తున్న ఏపి 07 డిడి 9603 నెంబరు గల కారులో వచ్చిన బాపట్ల మండలం వెదులపల్లికి చెందిన మల్లె సందీప్ ప్రసన్న కుమార్ ఏ సందీప్, చీరాల మండలం పాపరాజు తోటకు చెందిన గరిక మహేంద్ర, కొత్త పేటకు చెందిన షేక్ జిలాని ఏ జిల్లు భాయ్,బాపట్ల కు చెందిన షేక్ మహమ్మద్ రియాజ్, కావాలి ప్రాంతంకు చెందిన పాశం లక్ష్మీనారాయణ ఏలక్ష్మణ్, స్టువర్టుపురంకు చెందిన దేవర కొండ శ్రీనివాసరావు ఏ శ్రీను, చీరాల మండలం రామ్ నగర్ న్యూ కాలనీకి చెందిన అంగడి సుకుమార్, చీరాల మండలం రామకృష్ణాపురం కు చెందిన కర్రెద్దుల వంశీలు వారి ఇద్దరని ఆపి అపహేళన చేసి,వారి మీద గొడవ పెట్టుకున్నారు అన్నారు. అంతటితో ఆగక ముద్దాయిలు తన కారులో ఉన్న కత్తి తీసుకొని సందీప్ మరియు గరిక మహేంద్ర ఇద్దరు హతుడిని విచక్షణ రహితంగా కత్తితో పొడిచి చంపివేశారు అన్నారు. అనంతరం ముద్దాయిలు అదే కారులో పారిపోయారు అన్నారు.సయ్యద్ అమీన్ ఆరిఫ్ యువకుడు హత్యకు గురికావడంతో హతుడి స్నేహితుడు కొండూరి సత్య మనోజ్ ఫిర్యాదు మేరకు చీరాల 2 టౌన్ పోలీసు స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 173/2024 యు/ఎస్ 103 (1),115 (2) ఆర్/డబ్ల్యు 3(5) బిఎన్ఎస్‌గా కేసు నమోదు చేయడం జరిగింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి యువకుడి హత్య గురించి తెలుసుకున్న వెంటనే స్వయంగా నేర స్థలమును సందర్శించి, క్షుణ్ణంగా పరిశీలించార అన్నారు.హత్య కేసును త్వరితగతిన ఛేదించుట కొరకు ఎస్పీ గారు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ ఆధ్వర్యంలో, చీరాల డీఎస్పీ జగదీష్ నాయక్, 4 గురు సిఐ లు, 5 గురు ఎస్.ఐ లు, 30 మంది పోలీస్ సిబ్బందిలతో 7 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారని అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో, చీరాల డిఎస్పీ పర్యవేక్షణలో హత్య కేసు దర్యాప్తు సాగించిన చీరాల టూ టౌన్ సిఐ జి. సోమశేఖర్ ప్రత్యక్షులు మరియు హతుడి కుటుంబ సభ్యులు, ఇతర సాక్షులు చెప్పిన సమాచారం ఆధారంగా సంఘటన స్థలాన్ని పరిశీ లించి భౌతిక సాక్ష్యాధారాలను పరిగణలోకి తీసుకొని విచారణ చేపట్టామన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సోమవారం సాయంత్రం 6.30 గంటలకు ఆరుగురు నిందితులు మధ్యవర్తుల సమక్షంలో ఆరుగురు నిందితులను చీరాల నుండి ఒడరేవు వెళ్లే రోడ్డులో బుర్లవారిపాలెం పావు రోడ్డు వద్ద వున్నా ప్లాట్ల దగ్గర ఉండగా చీరాల టూ టౌన్ సిఐ సోమశేఖర్ వారి సిబ్బందితో అరెస్టుచేశారు అన్నారువారి నుండి హత్యకు ఉపయోగించిన కత్తిని, స్వాధీనం చేసుకోవడం జరిగింది.అరెస్ట్ అయిన వారందరినీ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.అయితే ఘటనలో ఉన్న 8 మందిలో గరిక మహేంద్ర, కర్రెద్దుల వంశి అనే ఇద్దరు పరారీలో ఉన్నారని వీరిని త్వరలో వారిని పట్టుకుంటామని వారి కోసం ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అయితే నిందితులలో పలువురు పై రౌడీషీట్లు, అనేక కేసులు పలు పోలీస్ స్టేషన్లలో నమోదైనట్టు తెలిపారు.కేసు దర్యాప్తు వేగవంతంగా నిర్వహించి భౌతిక సాక్ష్యాధారా లను, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సేకరించిన ఆధారాలు ఒకదానికొకటి క్రోడీకరించుకొని సంబంధిత న్యాయస్థానంలో ముద్దాయిపై చార్జి షీట్ దాఖలా చేసి న్యాయస్థానంలో ముద్దాయికి కఠిన మైన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని అయన అన్నారు. ఈ సందర్భంగా కేసు ఛేదనలో విశిష్ట కృషి చేసిన అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ ను, చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్, బాపట్ల డిఎస్పీ మురళి కృష్ణ, చీరాల టూ టౌన్, చీరాల వన్ టౌన్, చీరాల రూరల్, ఇంకొ ల్లు, అద్దంకి రూరల్, బాపట్ల టౌన్ ఇన్స్పెక్టర్ లని, 8 మంది ఎస్సై లని, స్పెషల్ టీమ్, సీసీఎస్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించినారు.

## జాతీయజెండాలతో బీజేపీ యువమోర్చా ర్యాలీ



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా భాగంగా జాతీయ జెండాలు పట్టుకొని బైక్ ర్యాలీ ని దర్శి పురవీధుల నుంచి గడియార స్తంభం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి అసెంబ్లీ కన్వీనర్ మాడపాకుల శ్రీనివాసులు కో కన్వీనర్ తిండి నారాయణరెడ్డి, యువమోర్చా ప్రకాశం జిల్లా కార్యదర్శి రామాంజి అనిల్, పట్టణ అధ్యక్షుడు గురు అర్జున్ రావు, రూరల్ మండల అధ్యక్షుడు కాకర్ల నాగసాయి, ప్రధాన కార్యదర్శి కోటి ఆంజనేయులు, పొన్నం శ్రీనివాసులు, అచ్యుత శరత్ రాజా, ప్రతాప్, గంగిరెడ్డి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఐ రామారావు

దర్శి, మేజర్‌న్యూస్: మాదక ద్రవ్యాలని అరికట్టి సమాజాన్ని కాపాడాలని డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ని దర్శి సర్కిల్ ఇన్స్పెక్టర్ యేండ్లూరి రామారావు ఆవిష్కరించారు. సమాజంలో విద్యార్థులు యువతి యువకులు డ్రగ్స్‌కి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు కేవి పిచ్చయ్య, సిఐటియు డివిజన్ కార్యదర్శి టి.రంగారావు, మండల అధ్యక్షులు ఆర్‌జెసి పాల్, మండల నాయకులు కంట వెంకట్రావు, ఎం.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన అవసరం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో న్యాయవాదులు పగడాల రామయ్య, ఆసిఫ్ ఖాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు శ్రీదేవి సోమవారం విద్యార్థులకు రాజ్యాంగంపై, చట్టాల పైన అవగాహన కల్పించారు. చిన్ననాటి నుండి విద్యార్థులు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాల గురించి వివరించారు. న్యాయపరమైన ఇబ్బందులు వస్తే మండల న్యాయ అధికారి సంస్థను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా శ్రీనివాసరావు బాధ్యతలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల నూతన ఎంపీడీవోగా వై.శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో గుంటూరు జిల్లా ఎడ్లపాడుకు బదిలీపై వెళ్లారు. మరలా శ్రీనివాసరావు తాజాగా ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు మద్దిపాడు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహచర ఉద్యోగస్తులపై అధికా రులతో సమన్వయంతో ప్రభుత్వ విధులు నిర్వహిం చాలని, అలా చేస్తే, మండలానికి, జిల్లా అధికారులకు మంచి పేరు వస్తుందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించవచ్చని అన్నారు. గ్రామపంచాయతీలలో ఏదైనా సమస్యలు ఉంటే వాటినినా దృష్టికి తీసుకువచ్చినచో ప్రభుత్వ నిబంధనలకు లోబడి విచారణ చేసి తగు న్యాయం చేయగలనని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఏవో సుబ్బారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.